శ్రీ రస్తు

శ్రీమదాంధ్రమహాభారతాంతర్గత

విదురనీతి

సటిప్పణము



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే

ప్రకటితము.

1948.

All Rights Reserved] [వెల రు. 0—6—0

ప్రతి 1-

మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితముల మీఁద ముద్రితము ...
మూన్నాళ్లముచ్చట, వే|| ప్రభాకరశాస్త్రి ...
మార్కండేయపురాణము ...
మొల్లరామాయణము ...
యయాతిచరిత్ర, పొన్నిగంటి తెలగనార్య ...
భక్తిరసశతకసంపుటము I. 20 శతకములు ...
,, II ,, ...
,, III ,, ...
నీతిశతకసంపుటము I ,, ...
యయాతిచరిత్ర, ఆకొండి వ్యాసమూర్తి ...
రత్నపరీక్ష, సాంధ్రతాత్పర్యము ...
రంగరాయచరిత్రము ...
రాజశేఖరవిలాసము ...
రాజయోగసారము, ద్విపద ...
రామరాజీయము ...
రామాభ్యుదయము ...
రుక్మిణీకల్యాణము, సటీక ...
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి ...
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము ...
లంకావిజయము (రావణదమ్మీయము) సటీక ...
వసుచరిత్ర విమర్శనము ...
వసిష్ఠజనకసంవాదము ...
వాసిష్ఠరామాయణము, ద్విపద ...
విక్రమార్కచరిత్ర, జక్కనకవి ...

శ్రీ ర స్తు

శ్రీమదాంధ్రమహాభారతాంతర్గత

విదురనీతి

సటిప్పణము



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1948.

All Rights Reserved] [వెల రూ. 0—6—0

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
at the Vavilla Press
MADRAS

శ్రీ ర స్తు

శ్రీమదాంధ్ర మహాభారతము

ఉద్యోగపర్వము, ద్వితీయాశ్వాసము



క. శ్రీవిస్తారకరుణాకర
ణావేశోదార శశ్వదమలాకారా
భావవికారవిదూర శు
భావహనామప్రకార హరిహరనాథా. 1

సంజయుండు ధర్మజునిసంధిపల్కులను ధృతరాష్ట్రునకుం దెల్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్ల
నియె. నివ్విధంబున వీడ్కొని సూతనందనుండు
పవనజవనంబులగునరదంబుతురంగంబులం దఱిమి
ప్రొద్దు గ్రుంకునంతకుం గరిపురిసొచ్చి నగరికరిగి
యంతఃపురంబున నున్నధృతరాష్ట్రునకుం దన
రాక యెఱింగించి పుచ్చి యతనిం గాంచి యడు
గుల కెఱఁగిన నమ్మహీవరుండును నత్యాదరంబున
నెత్తి సమీపంబున నునిచినం గొలిచి యుండి
చేతులు మోడ్చి యిట్లనియె. 2

ఉ. దేవర పంపఁగా జని యుధిష్ఠిరునిం గని వచ్చి
నాఁడ న్నాభూవిభుఁ డప్రమేయగుణాప్రాజ్యుఁడు
మీకు నమస్కరించె సంభావన సేసె నా కిచటి
బంధుల నెల్లఁ దలంచె మీసుఖ, శ్రీవిభవంబు
లుగా సుతులసేమము నన్నడిగెం బ్రసన్నుఁడై. 3

తే. అనుఁడు ధృతరాష్ట్రుఁ డిట్లను నయ్యజాత
శత్రునకు సేమమే యనుజన్ము లెల్ల
సుఖులె బంధులు భృత్యులు సఖులు మంత్రి
వరులు సంప్రీతిమెయి నున్నవారె యచట. 4

వ. అనిన సంజయుం డిట్లనియె. 5

క. వా రెల్లను భవదీయ
ప్సారబలము గారణముగ సౌఖ్యంబున ను
న్నార మని పలుకుదురు నిజ
మారయఁగా నట్ల కాదె యది జననాథా. 6

క. ధర్మజునకు భోగంబులు
ధర్మవున ట్లింపు గావు ధర్మంబులలో
నిర్మలబుద్ధి నహింసకుఁ
గూర్మి గడుం గలఁ డతండు కురువంశనిధీ. 7

ఉ. మానుషశక్తి యొల్లఁడు సమంచితదైవమయాఁ
దియుండు నీ, నైన యతండు పుణ్యమును బాప
... ... సీ. సూనువశంబు కాని

రొకచోఁ ప్పొఁదలంపవు కర్ణసౌబలాధీనము గాఁగ
నిశ్చయము దెల్లము నీమత మొప్పదేమియున్. 8

ఆ. ఆలుబిడ్డ లేనియట్టి బ్రిమ్మరి యగు
కొయ్య గాక కుదుటఁ గూడు వెట్టి
కుడుచువార లిట్టి క్రొవ్విదంబులు సేయఁ
జొచ్చు టిచ్చగించి చూతురయ్య. 9

చ. కొడుకులఁ గానరే నృపు లకుంఠితతేజుల
నెందు నిట్టియిం, జెవు తెరు వైనచోఁ దగవు
సెప్పక యొప్పరికించి చూతురే, పుడమిజనంబు
లెల్ల నినుఁ బ్రువ్వఁగఁ దిట్టఁగ వించు నున్కి
నొచ్చెదుమది యెప్పుడుం జెవులు చీములు గట్టె
డుఁ గౌరవేశ్వరా. 10

చ. చలమున దుస్ససేనుఁడును సౌబలుఁడుం గినుఁ
బట్టి యార్పఁ బో, మ్మలక్రియ నాడు చుండు
డురు మానక నీవు సుయోధనుండుఁ దా, కలసి
యొకప్పు పాండుసుతు లాగ్రహవృత్తిఁ జొచ్చి
రేని నీ, చలము బలంబునుం గులముఁ జక్కఁగఁ
జేయురె యొక్క ప్రేల్మిడిన్. 11

క. వినుము యుధిష్ఠిరుసైరణ
మునవారలు వెఱపుగా సమర్థింతురు డీ
కొనఁగం దగరే కొండం
గని మోటమి వెట్టినట్లు కౌరవనాథా. 12

క. అనుజులకు నష్టపడి యే
మిని జేయఁగ నీకుఁ జూచి మెచ్చితిగా కీ
వును పాడు రేఁగెనేని
న్నిను తలపోలమునన కాని నిలువదు సుమ్మీ. 13

చ. [1]అనయము వృద్ధిఁజూదమునయప్పుడ యొంతయుఁ
జిచ్చు వెట్టికా, ల్చినయది నీయుపేక్షయ వశీకృత
చిత్తుఁడు ధర్మసూతి మెత్తనిపులి యొల్లవారలు
నధర్మము నీపయిఁ బెట్టునంతకు, న్నినఁడును
గానఁడుం బిదప నీకును నాకు మరల్పవచ్చునే. 14

చ. అనయము నొచ్చుచున్న యవి యంగములెల్లను
వేగ వచ్చుట, న్మనము వశంబు గాదు జననా
యక ప్రొద్దును బోయె నిప్పుడేఁ, బనివిని రేపు
పుత్త్రులును బంధులు నాప్తులు నీవు నేర్పడన్,
విన మనకార్య మంతయు సవిస్తరతం దగ విన్న
వించెదన్. 15

ఆ. అనిన నట్ల కాక యని సంజయుని వీడు
కొలిపి కొంత ప్రొద్దు కురువిభుండు
కార్యచింత మునిఁగి కంచుకి నొక్కరుఁ
బిలిచి వేగ విదురుఁ బిలువు మనియె. 16

వ. వాఁడును సత్వరంబుగాఁ జని యతనిం దోడ్తెచ్చి

---

1 అనలము.

కాన్పించిన నమ్మహీవరుం డత్యాదరంబున విదు
రుం దనయొద్ద నునిచికొని యతని కి ట్లనియె. 17

ఆ. పాండురాజసుతులపాలికిఁ జని యిప్డు
సంజయుండు వచ్చి సమ్ముఖమున
నన్నుఁ జాల దూఱి నాకు రే పచ్చటి
పనులు సెప్పవాఁడ ననుచుఁ జనియె. 18

క. అప్పటనుండియు నెవ్వగ
గప్పికొనినఁ జిత్తవృత్తి గలఁగెడు మేనుక
నిప్పులఁ బొరలినయ ట్లయి
చొప్పడ దించుకయు నిద్ర శుద్ధవిచారా. 19

వ. అనిన విదురుం డి ట్లనియె. 20

క. బలవంతుఁడు పై నెత్తిన
బలహీనుఁడు ధనము గోలుపడినయతఁడు మ్రు
చ్చిల వేచువాఁడుఁ గాముఁ
కులచిత్తుఁడు నిద్రలేక కుందుదు రధిపా. 21

క. ఇకొ్క అగాములలోపల
నొక్కటి నీచిత్తవృత్తి నొందెనొ యొరు సొ
మ్మెక్కటి గుడువఁ దలంచితొ
నిక్కము గత మేమి సెపుము నిద్ర సెడుటకున్.

తే. అనిన ధృతరాష్ట్రుఁ డి ట్లను నతనితోడ
ధర్మసుతుమాటచొ ప్పెవ్విధంబొ యెఱుఁగ

కుసికిఁ జేసి చింతిల్లితి నోపు దీవు
దెలియఁ జెప్పి నాయాలమట మలుగఁ జేయ. 23

చ. అనవుడు ని ట్లనున్ విదురుఁ డక్కట ధర్మసు
తుండు బాంధవుం,డును జెలికాఁడునుం దగు
భటుండును బ్రెగ్గడయున్ గురుండుఁ గాఁ,డె
నృపవరేణ్య నీకుఁ బ్రకటీకృతసత్యుఁడు శాంత
మూర్తిస్వచ్ఛవినయవివేకశీలముల విశ్రుతుఁ డాతఁ
డు గీడుఁ దల్పఁడే. 24

ఆ. నీవుఁ గొడుకు వారి నెఱిలేక పఱిచితి
రవియు చాలు నుచిత మైనపాలు
పంచి యుండు పిల్లిపట్టినయీలువు
నేసి యున్న నేల చెల్ల నేర్చు. 25

వ. మీరు శకునికర్ణదుశ్శాసనులమీఁద రాజ్యభా
రంబు వెట్టికొని యుండుదు రిది దుదిముట్ట నేర
దెట్లం జేని 26

క. తమఁ వారెఱుఁగుట వేగప
డమి వాలిమి విడుపు గలుగుటయు లేని ప్రభు
త్వము గలదె వారియం దీ
సుమాసుమము లోకముఁ బట్టి చూడం గలఁడే.

వ. యుధిష్ఠిరుండు నీవు నిక్కము తండ్రి వని తగవు
నమ్మి చాల సైరించి యున్నవాఁ డది నీవ
యెఱుంగు దనిన విని ధృతరాష్ట్రుం డిట్లనియె.

తే. సంజయునిచేతఁ గార్యంబుచంద మెల్లి
రొఱిఁగి మన కెద్ది సేయంగఁ దెఱఁగు దానిఁ
బనిచి చేయింపు మిప్పుడు నామనము దల్ల
డిలుట హితభాషణంబుల డిందుబఱుపు. 29

వ. నీవు ధర్మవిదుండవు నయానయజ్ఞుండవు నాకుం బ్రజాగరం బొనర్చు చున్నసంతాపం బుపశమించునట్లుగా భవద్వచనామృతంబు నాయుల్లంబున వెల్లిగొల్పు మనిన విదురుం డి ట్లనియె. 30

క. జనులకు నోడఁ బాటగువిధ
మ్మున నడచుచు లోకనింద్యములనుడుగుచు మిాఁ
దని యొకనికలిమి కులుకక
మనుజులతోఁబొంది పొసఁగి మనుటొప్పు నృపా.

క. కోపము నుబ్బును గర్వము
నాపోవక యునికియును దురభిమానము ని
ర్వ్యాపారత్వము ననునివి
కాపురుషగుణంబు లండ్రు కౌరవనాథా. 32

క. ఏలినవానిని దైవము
నాలిని బంధులను సముచితారాధనసం
శీలతఁ బ్రీతులఁ జేయని
పాలసుఁడా ఫలము లానపడు మనుజేంద్రా. 33

క. నెమ్మి గలవారి నొల్లగు
తమ్మొల్లనివారి వెనుకఁ దగులుదు రధిక

త్వమ్మె ఱింగి యొఱింగి తొడరుదు
రిమ్మెఱుంగనియట్టివార లిభపురనాథా. 34

క. ధనమును విద్యయు వంశం
బును దుర్మతులకు మదంబుఁ బొనరించును స
జ్జనులైనవారి కడఁకువ
యును వినయము నివియ తెచ్చు నుర్వీనాథా.

క. అరిదివిలుకాని యుజ్జ్వల
శర మొక్కని నొంచుఁ దప్పచనినం జను నే
ర్పరి యైనవానినీతి
స్ఫురణము పగ రాజు నతనిభూమిం జెఱుచున్.

తే. ఒకటిఁ గొని రెంటి నిశ్చలయుక్తిఁ జేసి
మూఁటి నాల్గింటఁ గడు వశ్యములుగఁ జేసి
యేనిటిని గెల్చి యాఱింటి నెఱిఁగి యేడు
విడిచి వర్తించువాఁడు వివేకధనుఁడు. 37

క. విను మధురాహారంబులు
గొనుటయుఁ బెక్కండ్రు నిద్రఁగూరినయెడ మే
ల్కని యునికియుఁ గార్యాలో
చనముఁ దెరువునడచుటయును జనదొక్కనికిన్.

క. నడవడి యనుమున్నిటిం
గడవం బెట్టంగ నొడకరణిం దగి తా
నొడఁగూడు ననిన సత్యము
గడచినగుణ మింక నొండు గలదే యరయన్.

క్షమియించువారిఁ గని చా
లమి వెట్టుదు రైనను దలంప ననూన
క్షమయ కడు మెఱయుతోడ వు
త్తమరూపము గోరువారు దాల్తురు దానిన్. 40
పురుషుండు రెండు తెఱఁగుల
ధర నుత్తముఁ డనఁగఁ బరఁగు దా నెయ్యెడలం
బరుసములు వలుక కునికిన్
దురితంబులు వొరయుపనులు దొఱఁగుటకతనన్.
చెల్లి యుండియు సైరణ సేయునతఁడుఁ
బేదవడియును నర్థికిఁ బ్రియముతోడఁ
దనకుఁ గలభంగి నిచ్చునతండుఁ బుణ్య
పురుషు లని చెప్పి రార్యులు గురువరేణ్య. 42
పాడి దప్పకుండఁ బడయుసొమ్ములకు న
పాత్రములకు నీగి పాత్రములకుఁ
బెట్టకునికి యనఁగ నెట్టన రెండు వి
ధములఁ గీడు వొడము ధరణినాథ. 43
వెలఁది జూదంబు పానంబు వేఁట పలుకు
ప్రల్లదంబును దండంబుఁ బరుసఁదనము
సొమ్ము విప్రయోజనముగ వమ్ముసేఁత
యనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల. 44
తగినవేషంబు దనుఁ దాన పొగడుకొనమి
నొచ్చియును గీడు వలుకమి యిచ్చి వగవ

తునికి తన కెంత నడవకయున్నఁ బథము
దప్పకుండుట నడవడి కొప్పుసేయు. 45

క. చెలిమియు సంభాషణమును
బలిమి వివాదంబుఁ ద్రోపుఁబాడియు దమయం
తలవారితోన తగు నధి
కులహీనులతోడ నైనఁ గొఱగా దధిపా. 46

తే. కొంచె మైనను దగఁ బంచి కుడువ మేలు
పనులయెడ దుఃఖ మోర్చి యల్పంబు సుఖము
ననుభవించుట హితము శత్రునకు నైన
నిచ్చుటయు లెస్స యడిగినయెడ నృపాల. 47

క. తను లోకము గొనియాడఁగ
విని యుబ్బఁడు సజ్జనుండు వెండియుఁ గడు మే
లొనరించుఁ గీడొకించుక
యును దనదెసఁ బోవనీక యుడుపుచు వచ్చున్.

వ. ఇట్టిచందంబులు ధర్మనందనునకుం గల వని పలికి విదురుం డది ప్రసంగంబుగాఁ బాండవులఁ బ్రశంసించి నీవు వారలం బెనిచి మానిసులం జేసి రక్షించి యిప్పు డుపేక్షించి వారలు వెలినుండ నూరకుండం దగునే తగుపాలిచ్చి వారి రావించి నీకొడుకులతోడ వారిం గా నడపుట యుచితంబు మీరును వారును నొక్కటియై యున్న మీ దిక్కు దేవతలకుం జేరఁజాలదు రా

దనిన నమ్మాటలు వెడవెడ యూఁకొని ధృత
రాష్ట్రుండు విదురున కిట్లనియె. 49

తే. హితముఁ గర్తవ్యమును నాకు నెఱుఁగఁజేయ
ధర్మసుతుచందమును విదితంబు నీకు
నట్టిగావున నెఱిఁగింపు మఖిలకార్య
జాతమును జిత్తతాపోపశమము గాఁగ. 50

క. అనుడు విదురుఁ డాతని కి
ట్లను నిమ్మెయి నన్ను నొత్తి యడిగినఁ జెప్పం
జను నున్నరూపు సెప్పెద
విను మవధానంబుతోడ విమలవిచారా. 51

సీ. దక్కెను రాజ్య మంచు నకటా యిటు దమ్ముని
భాగ మీక నీ, వెక్కటి మ్రింగఁ జూచె దది
యెట్లరుగుఁ? విను మీను లోలతఁ, గ్రక్కున
నామిషంబు చవి గాలము మ్రింగినచాడ్పు
సూవె యి, ట్లుక్కివుఁ డైన నీకొడుకునుల్లము
నున్నటు లాడఁ గూడునే. 52

క. అన విని నిరుత్తరుం డయి
మనుజేంద్రుఁడు గొంతసేపు మ్రాన్పడి తలఁపుల్
పెనఁగొన నిద్రాహీనిం
దను వలయఁగ విదురుతోడఁ దా నిట్లనియెన్.

క. ఇందాఁక నీదుపలుకుల
చెందము తాపంబు గొంత డిందుపడియె నా

కుందగ నయానయంబుల
చందంబుల నెప్పు డుండు సౌజన్యనిధీ. 54
వ. అనిన విదురుం డి ట్లనియె. 55
ఆ. తనియఁ బండకుండ నును గోసికొనఁ జవి
చేటు కాదు విత్తు చేటుఁ గలుగుఁ
బక్వమైనఁ గోసిన ఫల మిం చుఁ జెడదు బీ
జంబుఁ గాన్యశిక్షఁ దగదు మిత్ర. 56
తే. మాలికరి పుష్పములు గోయుమాడ్కిఁ దేఁటి
పుష్పఁ దేనియఁ గొనియాడుపోల్కి నెదురు
గంపకుండఁగఁ గొనునది కార్యఫలము
భాగ్యులకుఁ బ్రోలె మొద లంటఁ బోదువఁ జనదు
క. పరులధనమునకు విద్యా
పరిణతికిం గీర్తికిని బలమునకు మనం
బెరియఁగ సంతాప మొదుప
న్నరుఁ డిందు వెన్నలు లేని వెదనం బడు నధిపా. 58
క. ఎవరికి హితముని ప్రియమును
మఱి కింపుగాఁ గఁ బలుకుమాటలు పెక్కై
యొనరినను తెన్ను యాటుగా
కిని యుని యున మా గుని కొంతయు నొప్పున్
క. తెలివియుఁ బగయును వెలివియుఁ
గలఁకయు ధర్మము బొడగతియును బెంపుం
డులువతెనంబును వచ్చును

బలుకుబడిన కాన పొసఁగఁ బలుకఁగ వలయున్.

క. బెడిదముగఁ గత్తిగొడ్డటఁ
బొడువఁదెగిన మ్రానఁజిగురుపొడముఁ బలుకులం
జెడఁ దునిసినకార్యంబు ని
గుడ్డ సేరదు పిదప నెట్టుఁ గురువంశనిధీ. 61

క. తనువున విఱిగినయలుఁగుల
ననువునఁ బుచ్చంగ వచ్చు నతినిష్ఠురతన్
మనమున నాఁటినమాటలు
విను మెన్ని యుపాయములను వెడలునె యధిపా.

ఉ. అక్కట ధర్మనందనుని యాస్యమునం దొక
నాఁడుఁ గీడుపల్కెక్కఁడు లేదు నీకొడుకు
లొండొరు మీఱినికృష్టవాక్యముల్, పెక్కులు
పెక్కుభంగులను బ్రేలుచు నుండఁగ నీవు చా
నిక్కన్, బ్రక్కక వించు నుండె దనురూపమె నీ
కిది కౌరవేశ్వరా. 63

ఆ. చేటుకాల మైనఁ జెట్టమాటలు నెఱి
గాని తెరువు వట్టుకర్జములును
దగినయట్లు తోఁచుఁ దగియెడునవి యవి
నీతులని మనంబు నిశ్చయించు. 64

వ. నీబుద్ధి పాండవులతోడివిరోధంబునెడ మరలం
బడమి పాపం బింతియ కాక యేమి సేయుదను
మనకులంబునం దేజోధైర్యధార్మికత్వాదిగుణం

•

జుల గరిష్ఠుండయిన యుధిష్ఠిరుండు నీసిరికి వెలి
యై యట్లుండుట దగ వగునే నీపెద్దతనంబు
జూచి సైరణ వాటించి యున్నవాఁ డనినవిదురు
దిక్కు మొగం బై ధృతరాష్ట్రుండు నీ చెప్పిన
నీతివాక్యంబుల నామనంబు దనివోవ దింకను
జెప్పు మనవుడు నతండు వెండియు నిట్లనియె. 65

ఆ. సకలపుణ్యకర్మచయమును నొకదెస
వినుము పాడి దప్పకునికి యొక్క
దిక్కు దీనిశ్రుతులు తెలిపెడునెడఁ బాడి
కలిమి యెందుఁ బెద్దగా నుతించె. 66

తే. పాడి గలిగిన నిహలోకఫలము లెల్లఁ
జేరుటయ కాదు కీర్తియుఁ జెందుఁ బురుషు
ధరణిఁ బొగడిత యెందాఁకఁ బరఁగు నంత
కాలమును బుణ్యలోకంబు గల్గు నండ్రు. 67

వ. తొల్లి ప్రహ్లాదుండు దైత్యజాతిసంభవుండయ్యును
దనకొడుకు విరోచనుండును నంగీరసుం డను
విప్రుకొడుకు సుధన్వుండును దమతమప్రాణంబు
లొడ్డుగా నొడ్డి యొక్కధర్మసందేహంబునకుఁ
బన్నిదంబు సటిచి వచ్చి తన్నడిగిన నితండు
గొడుకితండు లాఁతి యని తలంపక మధ్యస్థుండై
సుధన్వు గెలిపించి యతనిచేత నిజతనయునిజీవి
తంబు దానంబుగాఁ గొని వాని బ్రదికించెం

గావున నీవును ధర్మంబు విడువక యధర్మోపేతు
లైన నీకొడుకులవలనిపక్షపాతంబు విడిచి తెఱం
గు సేయుము వారును నాపద లేక బ్రదుకుదురు
నీకును శోకంబు లేక తక్కువని చెప్పి మఱియును.

క. పాపంబులు గర్జము లని
యెప్పుడుఁ జేయంగ నవియు నింపగు ధర్మ
వ్యాపారంబు లకార్యము
లై పరిణతిఁ బొందె నేని నట్టుల చెల్లున్. 69

చ. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వర
యేని నార్యులే, మదిఁ దలఁపంగ వారలు సమం
చితధర్మము పల్కరేని నట్టిదియును ధర్మవే తగ
ఘటించిన నిక్కము లేదయేనిఁ వాఁ, బదిలపు
నిక్కమే యొకనెపంబిడు చొప్పగునేని భూవరా.

ఉ. నీతిపథంబునన్ బ్రదుక నేర్చుట యుత్తమభంగి
శౌర్యసం, జాతములై కరం బలరుసంపద లొం
దుట మధ్యవృత్తియ, స్థితము లైనభారవహాజీ
వనముల్ దలఁపం గనిష్ఠముల్, నీతికి బాహ్యు
లైన ధరణీవర మెత్తురె వారి నుత్తముల్. 71

ఆ. కయ్యమునకు నెప్పుడుఁ గాలు ద్రవ్వుదురు నీ
పుత్త్రులెల్ల సూతపుత్త్రుఁ డాది
యగుతదీయమంత్రు లంతను ముందఱ
బిరుదు లీవు నీతి తెరువు సొరవు 72

క. పాండవులు శౌర్య మొల్లర
ఖండితనీతిప్రకారకార్యము మెచ్చ
యుండుదు రెదు రేచినఁ దుది
మండుదు రార్వంగ రాదు మఱి యెవ్వరికిన్. 73

క. తమతండ్రి భంగి నీకును
సముచిత మగుభక్తి సేసి సజ్జనసుతమా
ర్గమున నడుచువారల నీ
వమలమతిం గన్నకొడుకుల ట్లరయఁ దగున్. 74

వ. అని పలికి మఱియు నిట్లనియె. 75

క. కారణము లేకయును నుప
కారపరత్వమున నొరులకార్యంబులకుఁ
వారనియలజడిఁ బడియెడు
వారల చూ యేడుగడయు వారికి నధిపా. 76

చ. ఒకరునిచేతిప్రోవును ద దున్నతిప్రాపును గాంచి
యెల్ల వెం,టకును గొఱంత లేక పొగడం దగు
సంపద నొంది యట్టిదా,తకుఁ దుదిఁ గీడు సేసిన
కృతఘ్నునిపీనుఁగు నైన రోఁత పుట్టక కబళింపఁ
గుక్కలు నొడంబడు నే కురువంశవర్ధనా. 77

వ. కావునఁ గృతము దలంపమి గీడు పాండురాజు
నీకుం బరమభక్తుండు పాండవులునుం దేశోల్లా
ఘంబులు గావించిన వారలు వారల నాదరింపు
మని చెప్పి వెండియు ని ట్లనియె. 78

ఆ. బ్రదుకు చేటు పొగడు వడుట దూఱొందుట
యీగి వేఁడుకొనుట యిట్లు మఱియుఁ
గలుగు సౌఖ్యదుఃఖములు వచ్చు నెడపడి
వానికింత యేల వగవ నధిప. 79

క. వగ బలము దఱుఁగు రూపఱు
వగచిన మతి దప్పుఁ దెవులు వచ్చును దూఱున్
వగచి నలఁగినఁ బ్రియ మగుఁ
బగతురకును వగచు టుడుగు పార్థివముఖ్యా. 80

వ. అనిన విని ధృతరాష్ట్రుం డిట్లనియె. 81

క. రి త్తయుపచారముల నే
న త్తముఁ డగుధర్మతనయు నుడికించితి దా
ర్వాత్తు లగుమత్సుతులకును
మి త్తి యగుం బోర వగలు మిగులక యున్నే. 82

వ. నెవ్వగలు నివ్వటిల్ల నీక నిలుపు నట్టిది యెయ్యది
దాని నెఱింగింపు మనిన విదురుం డిట్లనియె. 83

తే. నియతతపమును నింద్రియనిగ్రహంబు
భూరివిద్యయు శాంతికిఁ గారణములు
వానియన్నింటికంటె మేలైనశాంతి
కారణము లోభ ముడుగుట కౌరవేంద్ర. 84

వ. అని వెండియు. 85

క. జ్ఞాతులపోరితమును గో
త్రాతమునా క మాను ...

నాతుల కారించుటయును
ప్రీతిం జననిచ్చు నతనిపెం పొప్పు నృపా. 86

క. అలమిఁకొని యొండొరులప్రా
పులఁ బ్రాపుల నెలమికలిమిఁ బొంది బహుజ్ఞా
తులు నెమ్మిఁ గూడి తామర
కొలనికి యట్ల సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలులై.

చ. కరితురగాదిఘట్టనయు గాలియు నోంపదె యొం
టి నున్నయ త్తరువు ననేకభూరుహావితానము
గుంపయి పేర్చి బాధలం, బొరయునె యన్నదమ్ము
లును బొందిన నేరి కసాధ్యు లట్లుగా, కెర వయి
నిల్చినం గెలని కెల్లి దమై పఱివోదు రెంతయున్.

వ. కావునఁ గౌరవులుం బాండవులు నొండొరు
లకుఁ బ్రాపై పొదలిన నెదిరికి నజయ్యు లగు
దురు పరులయెత్తు లేనిరాజ్యంబు పూజ్యాను
హీనుం బరఁగు వనవాసంబునం గుందినకౌంతే
యులం దడయక తెచ్చి యుచితపదం బిచ్చి
నిలుపుట నీకొడుకులకు నిలుపు గావించుట
యగు నని చెప్పి మఱియు నిట్లను: ప్రియవాదు
లెందును గల రప్రియం బగుంగాని క్షేమ యని
తథ్యంబు వలుకువారు లేరు జూదంబునప్పుడే
నడ్డపడి యప్రియం బగుటను శంకింపక తథ్యంబు
వలికితి నది రుచియింపక నీకిఁ బథ్యావహ

రంబు వల కంటగించున ట్లియ్యె నైన నిష్ఫాదుం
జెప్పెద వినుము కాకంబులం గైకొని మయూ
రంబులం బరిహరించువిధంబున మార్జాలంబులం
బాటించి సింహంబులయెడ ననాదరంబు నేయు
చందంబున సుయోధనాదులం బట్టి యుధిష్ఠిర
ప్రముఖుల విడిచితి నేడు కార్యంబు ముట్టి
వచ్చినం దోఁపక మిడుంగుఱు సోఁకినట్లు దల్ల
డించెదవు కులంబునకై యొకనిం దొఱంగు
టయు నీతి యని పెద్దలు సెప్పుదురు దుర్నయ
పరుండవై సద్బుద్ధి సెప్ప వినండేని మనము దుర్యో
ధనుం దొఱంగిన నేమి యగు నది యట్లుండె
సంపద సహాయంబు నపేక్షించి యుండు సహా
యంబు సంపద నుద్దేశించి వర్తిల్లు నిట్టివి యొక
టొకటి పొందపనం గాని సిద్ధింపవు గావున నీవుం
వడ పాండవులకును వారిసహాయత్వంబు నీకునుం
బ్రియం బొనరింప నొండొరుల కలయుట మేలు
గాక మనలావు వెలిసేయుట లెస్స యగు నే
కురువంశనిస్తారకు లగు భీష్మయుధిష్ఠిరులును నవ
క్రవిక్రములగు కర్ణార్జునులును బ్రతాపధాము
లగు భీమదుర్యోధనులును శస్త్రాస్త్రపారగు లగు
నభిమన్యులక్ష్మణప్రభృతి కుమారులును శాపా
నుగ్రహసమర్థు లగు ద్రోణద్రుపదాదిపరమాప్తు

ళును వారివారిబంధుమిత్త్రజనంబులు నొక్క-
మొగంబై నీపనుపు సేయుచు నయవిక్రమంబు
లప్రతిహతంబులై నడవం బృథివి శాసింప భవ
దీయవిభవం బుజ్జ్వలంబై యొరుల కెడ లేక
చెల్లుచున్న నెంత యొప్పగునో యటు విచారిం
పుము పాండవులు ధీరమతులై వైరమెత్తక యూ
రక తొలంగి యుండి రేనియుఁ గతిపయదినంబు
లలోఁ జీకాకుపడి చెడుంగాక గాంధారీనందను
చేత వసుంధరాపరిపాలనభారంబు నిర్వహింపం
బడునే యనిన విని ధృతరాష్ట్రుండు విదురున
కి ట్లనియె. 89

తే. నీవు సెప్పినమాటలు నిర్మలములు
నిపుణసమ్మతములు రాజనీతిమార్గ
బోధకంబులు నైనను బుత్త్రు విడువ
నోప ధర్మో జయతి యని యుండువాఁడ. 90

వ. అనిన విని విదురుం డతని కిట్లనియె, దేవా
జ్ఞాతులు గుణహీనులైనను విడువం దగ దనిన
సకలగుణసంపన్నులై భత్ప్రసాదంబు గోరు
చున్న కౌంతేయులఁ దిగవిడువందగునే యేను
నీకు హితంబు గోరెడువాఁడ నని నిశ్చయించి
నాబుద్ధి వినుము వారలజీవనంబునకుఁ గొన్ని
యలంతిపల్లియ లైనను దుర్యోధను నొడం

బఱచి యేర్పఱచి తెఱంగు పఱచిన లెస్స, యని
చూచెద నతని విడువవలయునని చెప్పితినే నీ వెనఁ
కువం బశ్చాత్తాపంబు పుట్టు దాని కప్పుడు ప్రతీ
కారంబు లేదు కావున నెల్లభంగుల నియ్యకొని
పాండవులతోడ సంధి సేయవలయు నట్లుంగాక.

క. తమలోనిపొళ్లకుం గా
సమరము సేసినను గాలి చాఁ జనదె శరీ
రము లాధివ్యాధిజరా
సమన్వితము లగుటఁ జేటు సహజం బరయన్.

చ. గజతురగాదిసంపదలుఁ గాంతలతోడివిహారలీల
లుం, బ్రజ కనురాగ మొందఁ బరిపాలన సేయు
క్రమంబుఁ గోరులక్, విజయముఁ బొంది పేర్చు
టయు విస్ఫురితాభరణాను లేపవస్త్రజనితవైభ
వంబుఁ గలరాజులుఁ బోయిర కాక నిల్చిరే. 93

క. కావునఁ జెవికిం జేఁదగు
నీవాక్యము వినఁగఁ జాలి తేని నిహపర
శ్రీవిభవములకుఁ గీర్తికిఁ
దావల మై వెలయు టింత తథ్యము సుమ్మీ. 94

క. తగ నీలో నూహింపుము
దిగవిడువకు ధర్మతనయు దృఢమతి వై పొం
దగుచందము గొడుకులకుం
బ్రెగడలకుం జెప్పి తీర్పు పెం పేర్పడఁగన్. 95

ఆ. అనిన సాంబికేయుఁ డను నీదుపలుకులఁ
గలఁక చేఁకి బుద్ధి దెలివి నొంది
నిట్లు చేయువాఁడ నిదియ కర్జము ధర్మ
మును యశంబు లాభమును దలంప. 96

చ. అసుడు ముదంబు నమ్మియు నాత్మఁ బెనం
గొన సన్నతోడ ని, ట్లను విదురుండు పెద్దవడి
కక్కట నీదుది కార్యవృత్తి న్యా,ల్క్యానియు
సుయోధనుం గని యకుంఠితనిశ్చయమైయతండు
వ్రాలినదెప వ్రాల నుండిన బలే మముఁబోటు
లకుం బ్రియం బగున్. 97

వ. అని పలికి నిట్టూర్పు నిగిడించి. 98

క. దైవంబ నేర్పుఁ గాకిటు
వోవఁగ నే నేర్తు నేరఁ బొమ్మని పలుకం
గా వళమె నరున కెక్కుడు
దైవము పౌరుషముకంటె ధరణీనాథా. 99

వ. అనిన విదురునకు వైచిత్రవీర్యుం డిట్లనియె. 100

తే. ధర్మపథమును నీతితత్త్వంబు తెరువు
నిర్మలము లగుపలుకుల నీవు నాకుఁ
దెలియఁ జెప్పితి పరమార్థ దృష్టి యొట్టి
వాక్యములఁ గల్గుఁ జెప్పుము వాని ననఘ. 101

శ్రీరామ.

విదురనీతి



టిప్పణము

౧. టీ. శ్రీ...దార శ్రీ=సంపదయొక్క, విస్తార=అతిశయమునకు, కరణ = మూలకారణ మగు, కరుణావేశ=దయను బూనుటచేత, ఉదార = కోరినవారికోరికల నన్నింటిని దీర్చువాఁడా, శశ్వదమలాకారా = మిగులస్వచ్ఛమయిన యాకారముగలవాఁడా, భావవికారవిదూర = మనోవికారములు (కామక్రోధాదులు) గలవారికి దూరమయినవాఁడా (కనఁబడనివాఁడా) శుభావహనామప్రకార = (తలఁచువారికి) శుభమును గలిగించు నామధేయములు వేఱువేఱు గలవాఁడా, హరిహరనాథా! = హరిరూపముతోడను హరరూపము తోడను వెలసియుండు స్వామీ! (ద్వైవచనముతో నన్వయము.)

తా. స్వామీ ! హరిహరనాథా! ఆశ్రయించినవారియెడఁ గరుణ యుంచి సకలార్థంబుల నిచ్చునట్టి నెఱదాతవు. ఏలాటిదోషములు లేక వెలుంగుచుండెడు పరమాత్మవు. చిత్తవికారముగలవారికి చిక్కనిచిద్రూపుఁడవు. నీనామస్మరణఁ జేసినవారికెల్ల శుభంబు నొసంగు మంగళమూర్తివి (నాకృతిని గైకొని వినుమా.)

వి. టీ. దేవా = స్వామీ (హరిహరనాథా,) వైశంపాయనుండు, జనమేజయునకున్, ఇట్లనియెన్, ఇవ్విధంబునన్ (పూర్వముచెప్పినట్లు అనఁగా ప్రథమాశ్వాసాంతమునఁ జెప్పినట్లు) సూతనందనుండు=(సూతకులమునందుజనియించిన) సంజయుఁడు, వీడ్కొని = (ధర్మరాజుయొక్క) సెలవు గైకొని, పవనజవంబులగు = వాయువేగముగల, అరదంబుతురంగంబులన్ = రథపుగుఱ్ఱములను, తఱిమి = వేగముగ నడిపించి, ప్రొద్దుగ్రుంకుసంతకున్ = సూర్యుఁడస్తమించునప్పటికి, కరిపురి = హస్తినాపట్టణమును, చొచ్చి = ప్రవేశించి, నగరికిన్ = రాజమందిరమునకు అరిగి = పోయి, అతఃపురంబున నున్న = లోపలిగృహమునందున్నట్టి, ధృతరాష్ట్రునకున్, తనరాక = తానువచ్చుటను, ఎఱింగించి = ద్వారపాలకులవలన తెలుపఁజెప్పి పంపి, అతనిన్=ఆ ధృతరాష్ట్రుని, కాంచి = చూచి, అడుగులకున్=పాదములకు, ఎఱఁగినన్ = నమస్కరింపఁగా, అమ్మహీపరుండు = అధృతరాష్ట్రుఁడును, అత్యాదరంబునన్ = మిక్కిలియక్కఱతో, ఎత్తి, సమీపంబునన్, ఉనిచినన్ = కూరుచుండఁబెట్టఁగా, కొలిచియుండి, చేతులు, మోడ్చి = జోడించి, ఇట్లనియెన్.

తా. సంజయుఁడు ధర్మరాజునొద్ద సెలవుఁ గైకొని రథం బెక్కి గుఱ్ఱములను వడిగాఁ దోలి యస్తమయసమయము

రించెను. అతఁడును సంజయుని ఆదరముతోఁ జేపట్టి యెత్తి కూర్చుండఁ బెట్టెను. సంజయుఁడు కేలుమోడ్చి యిట్లనియెను.

3. టీ. దేవర=రాజవగునీవు, పంపఁగాన్ = పంపినందువలన, యుధిష్ఠిరునిన్ = ధర్మరాజును, కని = చూచి, వచ్చినాఁడన్ = వచ్చితిని, ఆభూవిభుఁడు = ఆరాజు (ధర్మరాజు), అప్రమేయగుణపూజ్యుఁడు - అప్రమేయ = ఎన్నరాని (అపరిమితములైన), గుణ = శాంతిమొదలగు గుణములచేత, పూజ్యుఁడు = పూజింపఁదగినవాఁడు, మీకున్, నమస్కరించెన్, నాకున్ సంభావన = గౌరవమును, చేసెన్, ఇచటిబంధులనెల్లన్, తలంచెన్, ప్రసన్నుఁడై = (క్రోధము మొదలగు కళంకములు లేక) నిర్మలమైనమనస్సుగలవాఁడై, మీకుల శ్రీ విభవంబులన్ = మీయొక్కసుఖమును సంపదను, సుతులసేమములన్ = నీకొడుకుల క్షేమమును, నన్నున్, అడిగెన్.

తా. రాజా! నేను ధర్మరాజునొద్దకుఁ బోయితిని. అతఁడు మహానుభావుఁడు. నన్ను గౌరవించెను. మీసౌఖ్యము నడిగినాఁడు. నీకొడుకులు బందుగులు మొదలగువారిక్షేమమును విచారించినాఁడు.

4. టీ. అనుడున్ = అని సంజయుఁడు చెప్పఁగా, ధృతరాష్ట్రుఁడు, ఇట్లనున్ = ఈవిధముగాఁ బల్కెను. అయ్యజాతశత్రునకున్ = అధర్మరాజునకు, సేమమే = క్షేమమా? అనుజన్ములెల్లన్ = అతనితమ్ములందఱును, సుఖులె = సుఖముగ నున్నారా,

సంప్రీతిమెయిన్ = మంచిసంతోషముతో (మనయెడప్రీతితో) ఉన్నవారె = ఉన్నారా?

తా. అయ్యా సంజయుఁడా, అక్కడ ధర్మరాజు సుఖముగా నున్నాఁడా? అతనితమ్ములు బాగుగా నున్నారా? మఱియు నచట నుండు మంత్రులు మొదలగువారు మనమీఁద ప్రీతి గలిగియున్నారా? సంతోషము గలిగియున్నారా?

గి. స్పష్టము.

౬. టీ. వారెల్లను = వారందఱును, భవదీయస్ఫారబలము=విస్తారమైన నీబలము (నీయాశ్రయము), కారణముగన్ = హేతువగుటవలన, (నీవు తమకురక్షకుఁడవుగా నున్నావని యెంచి,) సౌఖ్యంబునన్ = సౌఖ్యముతో, ఉన్నారము. అని, పలుకుదురు = పలుకుచున్నవారు, నిజము, ఆరయన్ = విచారింపఁగా; జననాథా = రాజా, అది=అట్లు వారు తలంచుట, అట్లు కాదె= అట్లేకదా? (వారు నీయాశ్రయముచేతనే కదా సుఖముగ నుండుట.)

తా. రాజా, వారందఱును పెద్దవాఁడ వయిన నీయండఁ జేసికొని సుఖముగ నున్నాము అని చెప్పుచున్నది నిజమేకదా? మీరు వారి కెంత యెగ్గు చేసినను వారు నీయందు భక్తిగల్గియె యున్నారుగాని నీవు వారియెడ దయచేసిన వాఁడవు గా వని వ్యంగ్యము.

౭. టీ. కురువంశనిధీ = కురువంశశ్రేష్ఠుఁడా, ధర్మజునకున్ = ధర్మరాజునకు, భోగంబులు=సుఖములు, ధర్మువునట్లు= ధర్మమువలె, ఇంపుగాన్ = ఇష్టములుగా, ధర్మంబులలోన్ =

సకలధర్మములందును, నిర్మలబుద్ధిన్ = కళంకములేని బుద్ధితో, అతండు, అహింసకున్ = అహింస యనెడు ధర్మమునందు, కూర్మి = ప్రీతి, కడుం గలండు = మిగులఁ గలవాఁడు.

తా. అయ్యా రాజా, ధర్మరాజు మీవలె భోగప్రధానుఁడుం గాఁడు. అతనికి ధర్మమె ముఖ్యము. అందుచు అహింస యనఁగ నతనికి మిగుల ప్రియమైనది. మీ రితరులకీడున కెంతకైనను పాలుపడియెదరు. అతఁడు మీవలె నధర్మపరుఁడు గాఁడు. మిగుల ధర్మాత్ముఁడు.

ల. టీ. మానుషశక్తి = మనుష్యుని ప్రయత్నబలమును, ఒల్లఁడు = ఉపయోగకారిగ నెంచఁడు, సముంచితదైవము=అనుకూలమైనదైవమునె (పూర్వకర్మనె), ఉాఁదియుండున్ = నమ్మియుండును, అతండు, నీపైన=నీమీఁదనె, పుణ్యమును పాపమును, పెట్టినవాఁడు = ఉంచినాఁడు, నీవు, నీసూనువశంబకాని = నీకొడుకునిష్టమునే కాని, ఒకచొప్పు = మఱియొకవిధమును, తలంపవు=ఆలోచింపవు, కార్యనిశ్చయము = ఏ కార్యము ఎట్లు చేయవలసిన నిశ్చయము, కర్ణసౌబలాధీనము = కర్ణుఁడు సౌబలుఁడు (శకుని) వీరి యిష్టప్రకారము, తెల్లము=నిశ్చయము, నీమతము, ఏమియున్ = కొంచెమైనను, ఒప్పదు = నీవారికి సరిపడదు.

తా. ధర్మరాజు మీవలె మనము చేయుప్రయత్నము లన్నియుం మనయిష్టప్రకారము నెఱవేఱు నని యహంకారముతో నుండువాఁడు కాఁడు. అతఁ డెప్పుడు దైవాధీనముగఁ గార్యము గావలసిన దని తలంచి యణఁకువ గలవాఁడై ధర్మము నాచరించువాఁడు. నీవు చేసిన కార్యము మంచిదైనను చెడ్డదైనను

నీయిష్టప్రకారము నడచుకొనవలయు ననుతలంపు గలవాఁడు. నీవు పరమదుర్మార్గుఁడగు నీకొడుకు దుర్యోధనుఁడు ఎట్లుపోయిన నట్లు పోవువాఁడవు. న్యాయమును ఆలోచింపవు. మఱియు శకునియు కర్ణుఁడును, దుర్మార్గులు. వారును నీకొడుకును గలసి యెట్లునిశ్చయింతురో అట్లు కార్యము జరుగుచున్నది. నీవు కొంచెము ధర్మము దెలిసినవాఁడ వయినను స్వతంత్రించి యేపనియుఁ జేయఁజాలక అన్యాయము చేయుచున్నావు.

గా. టీ. ఆలుబిడ్డలేని యట్టిత్రిమ్మరి యగు కొయ్య కాక= భార్యయుఁ పుత్రులును లేక వ్యర్థుఁడై దేశముఁలఁ దిరుగుమూఢుండుదప్ప, మఱియెవ్వరైనను, కుదుటక్ = నెమ్మదిగాఁ కూడు = అన్నము, పెట్టి, కుడుచువారలు=తాము అన్నమును దినువారు, ఇట్టిక్రొవ్విదంబు = ఇట్టిపొగరుఁబోతుతనములు, చేయఁజొచ్చుట = చేయుటకు ప్రయత్నించుటను, ఇచ్చగించి = ఇష్టపడి, చూతురయ్య = చూచెదరా అయ్యా!

తా. అయ్యా, రాజా, లోకములో నెవ్వరును తామొకరి కన్నముపెట్టి భుజింపఁ గలిగినవారు పరమమూఢులై ఆలుబిడ్డలు లేక దేశద్రిమ్మరులగు రాలుగాయలవలె దుష్కార్యములు చేయఁజాలరు. ఒకవేళ ఒరులుచేసినను ఊరకచూచుచుండరు. కాఁబట్టి నీవు నీకొడుకులుచేయు దుండగములను చూచి యూరకుండవచ్చునా? అట్లుచూచుట కానిపని యని భావము.

౧౦. టీ. కౌరవేశ్వరా, నృపులు = రాజులు, అకుంఠిత తేజుల్ = ఎన్నడునుతగ్గని పరాక్రమముగల, కొడుకులన్ = పుత్రులను, కానరె=కనలేదా! ఎందున్ = ఎక్కడను, ఇట్లయిన్=ఈవిధముగా, చెడుతెరువైనచోన్=చెడ్డమార్గమునపడి నప్పుడు, (కొడుకులు దుష్టులైనప్పుడు) తగవు = న్యాయమును, చెప్పక, ఒప్పరికించి = (వారు చేయుచెడ్డపనులను) ఉపేక్ష చేసి, చేయవల దని చెప్పక, చూతురె=ఊరకుందురా? పుడమి జనంబు లెల్లన్=లోకములోని వారందఱును, నినున్, ప్రవ్వఁగన్=పుచ్చిపోవునట్లుగా, తిట్టఁగన్=తిట్టుచుండఁగా, వినుచున్ ఉన్కిన్=వినుచుండుటచేత, మది=మనసు, నొచ్చెడున్=నొచ్చుచున్నది, ఎప్పుడున్ = ఎల్లప్పుడును, చెవులు, చీములు గట్టెడున్=ఈనొప్పిచే పగిలి చీము గాఱుచున్నది.

తా. రాజోత్తమా, లోకములో నెందఱో రాజులు మిగుల పరాక్రమవంతులగు కొడుకులఁగన్నవారు గలరు. ఆ కొడుకులు చెడ్డపనులకుఁ బోయిన నీతిచెప్పి మాన్పుచుందురు. కాని నీవలె నిట్లు కొడుకు లెంత దుర్మార్గమునఁ బోయినను తాము అట్లే పోవువారు లేరు. ఈవిషయము నీకేమో సరిగాఁ దోఁచుచున్నదిగాని లోకములోనివారు నిన్ను తిట్టుటను నెఱుంగవు. ఆతిట్లు వినుచు వినుచు మాకు బహుదుఃఖము గలుగుచున్నది.

౧౧. టీ. చలమునన్ = ఎడతెగనివైరముచేత, దుస్ససేనుఁడును = నీరెండవకొడుకైన దుశ్శాసనుఁడును, సౌబలుఁడున్=శకునియును, మిముల్=మీయిద్దఱిని, పట్టియార్పన్ =

పట్టుకొని యాడింపఁగా, నీవును, సుయోధనుండును, బొమ్మల క్రియన్ = అచేతనములయి అస్వతంత్రము లగు బొమ్మలవలె, ఆడుచుందురు; వారు, ఎట్లు త్రిప్పిన నట్లు కదలుచుందురు. పాండుసుతులు = పాండవులు, తారు = తాము, అలసి = శ్రమపడి (మీరు పెట్టినబాధల నోర్చియుండు నెప్పుడైన విసుగుఁజెంది), ఒకప్పుడు = ఏదైననొక సమయమునందు, ఆగ్రహావృత్తికిన్ = కోపముచేత వచ్చినపనులకు, చొచ్చిరేని = పూనినట్లైన, నీచలమున్, బలంబునున్, కులమున్, ఒక్కవ్రేల్మిడిన్ = ఒక్కచిటికెలో, చక్కఁగన్ చేయరె = నశింపచేయరా ?

తా. రాజా! నీవును నీకొడుకు దుర్యోధనుఁడును మంచిచెడ్డలు ఆలోచింపక పరమదుష్టులగు దుశ్శాసనుఁడును శకునియుం చెప్పినట్లు చేయుచున్నారు. ఇది సరిగాదు. ఆపాండవులు మీరు పెట్టిన పాట్లన్నిటి నోర్చియున్నా రని వారు మిమ్ము మించలేక అట్లున్నా రని తలంపవలదు. వారు చేతఁగాకున్నవారు గారు సుమా! మీయెడ దయగల్గి యోర్చియున్నారు. ఎప్పుడైనను కోపము వచ్చినట్లయిన మీవైరమును బలమును మీవంశమును నశింపఁజేయుదురు సుమా!

౧౨. టీ. కౌరవనాథా, వినుము, యుధిష్ఠిరుసైరణన్ = ధర్మరాజు ఓర్చి యుండుటను, మనవారలు = మనదుర్యోధన దుశ్శాసన శకుని కర్ణాదులు, వెఱపుగాన్ = భయమునుగా, సమర్థింతురు = నిశ్చయించు కొనుచున్నారు, డీకొనఁగన్ = ఎదిరించుటకు, తగరే=శక్తిచాలకున్నారా, కొండన్ = పర్వతమును,

కని = చూచి, ఓటమి=శక్తిలేకుండుటను, పెట్టినట్లు=మోపినవిధముగా, (మీరు పాండవులను గని యోటమిఁ బెట్టుచున్నారు.) [తగరు+ఏ=పొట్టేలే, కొండకు, డీకొని=ఎదిర్చి, అనుచో పొట్టేలు కొండను డీకొని అదికదలిమిచే తనకు భయపడి యోడిపోయినదనుకొన్న ట్లున్నదనిభావము. ఇందు కౌరవులను పొట్టేళ్లుగా పాండవులను కొండగా నుపమించుట యెంతో సారస్యమైనది.]

తా. రాజా! ధర్మరాజు దయగలవాఁడు గనుక మీరు చేసిన దుష్కార్యములకు నోర్చియున్నాఁడు. అట్లుండఁగా మన వారు ఏమనుకొనుచున్నారు?—ధర్మరాజు చేతఁగాక చేయునది లేక యోర్చియున్నాఁడు అని తలంచుచున్నారు. అట్లు తలంచుట యెట్లున్న దనఁగా: కొండను చూచి వెక్కిరించి అది తన మీఁదికి రాఁజాలక రాలేదు అని తలంచుకొనిన ట్లున్నది.

౧3. టీ. (ధర్మరాజు) అనుజులకు = తమ్ములకు, అడ్డపడి = వారి ప్రయత్నములు సాగకుండ నిలిపి, ఏమిని=ఏకార్యమును, చేయఁగనీమికి = చేయనీకుండుటను, చూచి, ఈవును= నీవును, మెచ్చెదుగాక = మెచ్చుకొనినాఁడవేకాని, సాదు = ఓర్పుగలవాఁడు, రేఁగెనేనికి = ఒకప్పుడు కలఁతఁ జెందిన యెడ, తలపొలమునన కాని = (పొలిమేరవెంబడి నున్నపొలము నందే కాని) కార్యాంతమునందే కాని, నిలువదు సుమ్మీ=నిలువదు సుమా!

తా. అయ్యా, ధర్మరాజు మిగుల నోర్పుగలవాఁడు గావున తనతమ్ములు మీపై కోపించినప్పు డెల్ల వారికోపములను శమింపఁజేయుచున్నాఁడు. అట్లు చేయుటకు నీవు సంతోష

పడుచున్నావు గాని అధర్మరాజు ఒకప్పుడు కోపించినయెడ సర్వనాశము గావించిగాని విడువఁడు. లోకమున సాధువుగ నుండువానికి కోపము సాధారణముగ రాదు. వచ్చెనేని తుద ముట్టింపక మానదు, నిశ్చయము.

౧౪. టీ. అనయము(లము)=అన్యాయ్యము(అగ్ని), జూదమున యప్పుడ = జూద మాడునప్పుడే, పుట్టెన్. ఎంతయుఁన్ = మిక్కిలి, చిచ్చుపెట్టి కాల్చిన యది = చిదుగులు కట్టెపెట్టి రగుల చేసి మండించినట్టిది, నీయుపేక్షయ= నీవూరకుండుటయే, వశీకృతచిత్తుఁడు= స్వాధీనమైన మనస్సుగలవాఁడైన, ధర్మసూతి=ధర్మరాజు, మెత్తనిపులి=సాధువైన పులివంటివాఁడు, ఎల్లవారలు = జనులందఱును, అధర్మముఁన్, నీపయిఁన్ = నీమీఁద, పెట్టు నంతకున్ = ఉంచువఱకు, వినఁడుఁన్ కానఁడుఁన్ = ఏదియుం వినక చూడక యుండును, పిదపన్ = తరువాత, నీకును, నాకున్, మఱల్పవచ్చునె=త్రిప్పుటకు శక్యమగునా? (కాదు.)

తా. మీకులము గొప్పది. గొప్ప వెదురుగుమివంటిది. దీనియందు అన్యాయ మనెడునిప్పు పుట్టినది. అది జూదమునఁ బుట్టినది. అప్పుడు దానిని నీవు త్రోసివైచినట్లైన బాధ లేకుండును. నీవు చూచుచు నూరకుంటివి. ఆ ట్లూరకుండుటంతయుం ఆపుట్టిన నిప్పును చిదుగులువైచి రగులచేసిన ట్లయినది. ధర్మరాజు మెత్తనివాఁడు. మన మేమిచేసినను బదులు చేయలేఁడని యనుకొంటిరి; గాని అతఁడు సాధువగు పులివంటివాఁడు. ఎవ రేమి చెప్పినను జేసినను వినుచు చూచుచుండువాఁడు. జనుల కందఱి

కిని మీరుచేయునట్టి యన్యాయములు తెలిసినవి; నిన్నే నిందించు-చున్నారు. ఇట్లుండఁగా ధర్మరాజునకు కోపము వచ్చినట్లయిన-నీవు గాని నేను గాని మఱి యెవ్వరుగాని నిలుపఁజాలము. సుమా!

సీ. టీ. జననాయక=రాజా, వేగవచ్చుటన్ = శీఘ్ర-ముగ వచ్చుటచేత, అంగము లెల్లను=అవయవము లన్నియును, అనయము=ఎడతెగక, నొచ్చుచున్నవి=నొప్పి గలిగియున్నవి, మనము=మనసు, వశంబుగాదు = స్వాధీనముగాదు, ప్రొద్దును బోయెన్ =ఇప్పటికి రాత్రి ప్రొద్దు మిక్కిలి జరిగినది, ఇప్పుడు ఏన్ = నేను, పనివిని=ఉత్తరువు దీసికొని, రేపు =ఉదయమునందు, పుత్రులు = నీకొడుకులును, బంధులున్, ఆప్తులు=మిత్రులును, నీవున్, ఏర్పడన్ = విశదముగా, వినన్ = వినునట్లు, మనకార్య-మంతయున్ =మనపని నంతయును, సవిస్తరతన్ = విరివిగా, తగన్=ఒప్పునట్లు, విన్నవించెదన్ =విన్నపము చేసెదను.

తా. మహారాజా! నేను కడువేగముగ రథము గడపుచు వచ్చుటవలన శరీరము నొచ్చుచున్నది. మనసునకు నేమియు తోఁపకున్నది. ఇప్పు డుత్తరువు గైకొని పోయెదను. రేపటివేళ వచ్చి యచ్చట ధర్మరాజు చెప్పినసంగతులు సవిస్తరముగ నివే-దించెదను. నీకొడుకులు మొదలగువారుఅందఱు చేరియుండునపుడు చెప్పవలసినమాటలు చాలఁ గలవు. అవి విశదముగ మీరు వినవల-యును. అప్పుడు మనము చేయవలసినపని తెలియును.

గీ. టీ. అనినన్ = అనిచెప్పఁగా, అట్లకాక యని =

అట్లేయగుఁగాక (నీవు చెప్పినట్లే చేయుము) అని, సంజయునిన్ పీడుకొలిపి = పంపి, కురువిభుండు = కురువంశరాజు (ధృతరాష్ట్రుఁడు) కొంతప్రొద్దు = కొంతసేపు, కార్యచింతన్ = ఏకార్యమెట్లు చేయవలయునో యనుచింతయందు మునిఁగి,మిగులనాలోచించి, కంచుకి నొక్కరున్ =ఒకసేవకుని, పిలిచి, వేగన్ = శీఘ్రముగా, విదురున్, పిలువుము, అనియెన్. వాఁడును=ఆకంచుకియు, సత్వరంబుగాన్ = శీఘ్రముగా, చని=పోయి, ఆతనిన్= ఆవిదురుని, తోడ్తెచ్చి=పిలుచుకొనివచ్చి, కాన్పించినన్ = చూపింపఁగా, అమ్మహీవరుండు, అత్యాదరంబునన్=మిక్కిలియక్కఱతో, విదురున్, తనయొద్దన్, ఉనిచికొని=పెట్టుకొని, అతనికిన్, ఇట్లు అనియెన్.

తా. స్పష్టము.

౧౮. టీ. సంజయుండు, పాండురాజసుతులపాలికిన్= పాండవులయొద్దకు, చని=పోయి, ఇప్డు, వచ్చి, సమ్ముఖమునన్= ఎదుట, నన్నున్, చాలన్=మిగుల, దూఱి=నిందించి, నాకున్, రేపు, అచటిపనులు=అపాండవులయొద్ద నిశ్చయమయినకార్యములను, చెప్పువాఁడననుచున్=చెప్పెదననుచు, చనియెన్=పోయెను.

తా. అయ్యా విదురుఁడా! పాండవులు అరణ్యవాసము నజ్ఞాతవాసమును తీర్చుకొని వచ్చినారు గదా ! వారు ఇపుడేమి చేయఁదలఁచుకొని యున్నారో తెలిసికొని రమ్మని సంజయుని పంపితిని. అతఁడు పోయి ఇపుడు వచ్చినాఁడు. వచ్చుచుండఁగనె నన్ను మిగుల నిందించినాఁడు. అక్కడి సంగతులన్నియు

రేపు చెప్పెదను అన్నాఁడు. అక్కడ నేమనుచున్నారో యిత నితో నేమి చెప్పినారో తెలియలేదు.

౧౯. టీ. అప్పటినుండియుఁ = సంజయుండు వచ్చి నిందించిపోయినప్పటినుండియు, నెవ్వగ=మిగులదిగులు,కప్పికొని= క్రమ్ముకొనినందువలన, చిత్తవృత్తి=మనోవ్యాపారము (తలంపు,) కలఁగెడుఁ=కలఁతఁ జెందుచున్నది (తలఁచి తలఁచి యేవిధమైన స్థైర్యములేక మనసు వ్యాకులపడుచున్నది) మేనుఁ=దేహము కూడ, నిప్పులఁ బొరలినయట్లయి=నిప్పులందుపొరలినవిధముగా నేర్పడి, నిద్ర, ఇంచుకయుఁ = కొంచెమైనను, చొప్పడదు = కుదురుపడదు.

తా. అయ్యా విదురుఁడా! నీవు మహాబుద్ధిశాలివి. ఇప్పుడు నాకుఁ గలిగినవిచారమును దీర్చుటకు తగినవాఁడవు. సంజయుఁడు దూఱిపోయినప్పటినుండి నాకు మిగుల దిగులు గలిగియున్నది. శరీరము నిప్పులలో పొరలినట్లు వేదనగలిగియు న్నది. నిద్ర పట్టకున్నది. అక్కడి సంగతు లెట్టివో తెలియదు. ఆలోచించి సమాధానము చెప్పి నాచింతఁ దీర్పుమా.

౨౧. టీ. బలవంతుఁడు=బలముగలవాఁడు,పైనెత్తినఁ= పైకివచ్చినప్పుడు, బలహీనుఁడు = బలములేనివాఁడును (౧), ధన ముఁగోలుపడినయతఁడుఁ=ధనమునుపోఁగొట్టుకొనినవాఁడును (౨), ముచ్చిలఁ వేచువాఁడును= దొంగలించుటకుసమయముఁ జూచువాఁడును (3), కామాకులచిత్తుఁడును = కామముచేత కలఁతపడినమనసు గలవాఁడును (౪). (దీనిగలుగునను) ని ద

లేక, కుందుదురు=విచారపడుచుందురు.

తా. రాజా ! నిద్రపట్టలే దంటివే? లోకములో నిద్ర పట్టక విచారపడువారు నలుగురు. ఎవరనఁగా బలవంతుఁడు పైకి వచ్చినప్పుడు భయపడునట్టిదుర్బలుఁ డొకఁడు. ధనము పోఁగొట్టు కొని విచారపడువాఁ డొకఁడు. ఎక్కడ దొంగిలింపఁబోవుదునా యని యాలోచించువాఁ డొకఁడు. కామము చేత కడగండ్లుపడు వాఁ డొకఁడు. ఈనలుగురికి తప్ప మఱియెవ్వరికిని నిద్ర పట్టకుండదు.

౨౨. టీ. ఇకొ్క-అగాములలోపలన్ = ఈచెడుగుణ ములలోపల, ఒక్కటి, నీచిత్తవృత్తిన్ =నీతలంపునను, పొందెనో = పొందెనా? ఒరుసొమ్ము=ఇతరుల సొత్తును, ఎక్కటి=ఒక్కఁడవు, కుడువఁదలఁచితో=తినఁగోరినావా?నిద్ర చెడుటకున్, నిక్కము= నిజమైన, కతము=కారణము, ఏమి, చెపుము = చెప్పుము.

తా. నిద్ర పట్టకుండుటకు కారణము పైనఁజెప్పిననాల్గు విధములలో నేదియైన నొకటిగ నుండవలయును. అందు నేదు ర్గుణము నీమనసునం దున్నది?పరులసొమ్మును అన్యాయముగ నప హరించెద నని యెంచితివాయేమి ? (పాండవులభాగము నపహ రింపఁ గోరి అది చిక్కదేమోయను చింతచేత నీకు నిదురరాకు న్నది. అను భావము సూచింపఁబడియె.) వాస్తవమగు కారణ మేమి చెప్పుము.

౨౩. టీ. అనినన్=ధృతరాష్ట్రుఁడు, అతనితోడన్ = ఆవిదురునితో, ఇట్లనున్, ధర్మసుతుమాటచొప్పు = ధర్మరాజు సంజయునితో చెప్పినమాటరీతి, ఎవ్విధంబో=ఎట్టిదో, ఎఱుఁగ

కునికిఁ జేసి = తెలియకుండుటవలన, చింతిల్లితిని = విచారపడితిని, ఈవు=నీవు, దీనిక్ చెప్పి = ఈవిచారమునకు సమాధానముచెప్పి, నాయలమట = నాదిగులును, మలుగఁ జేయఁగ్ = తీర్చుటకు, ఓపుదు = చాలుదువు.

తా. ధర్మరాజు సంజయునితో నేమి చెప్పి పంపినాఁడో యని మిగుల చింతగల్గినది. దానివలన నిన్నుఁ బిలిపించితిని. నీవు ఈచింత దీరుటకు తగు సమాధానము చెప్పఁగలవాఁడవు. నీవె నాదిగులు పోనడపవలయును.

౨౮. టీ. అనవుడుక్=అని చెప్పఁగా, విదురుఁడు, అతనికిక్ = అధృతరాష్ట్రునకు, ఇట్లనుక్, అక్కట = అయ్యో! ధర్మసుతుండు = ధర్మరాజు, నీకుక్, బాంధవుఁడు = బంధువు, చెలికాఁడు = మిత్రుండు, తగుభటుండు = తగినట్లుకొలుచు వాఁడు, ప్రెగ్గడయుక్ = సకలశాస్త్రార్థముల నెఱింగినవిద్వాంసుఁడు, గురుండు = గురువువలె హితముఁ జెప్పునట్టివాఁడు, కాఁడె = కాఁడా? నృపవరేణ్య = రాజా, ప్రకటితసత్యుఁడు= తన సత్యమును వెల్లడించినవాఁడు, శాంతమూర్తి = కామక్రోధాదిరజస్తమోగుణములు లేక శుద్ధసత్త్వముతో వెలయుం స్వభావముగలవాఁడు, సద్వినయ... విశ్రుతుఁడు—సత్ = యోగ్యములయిన, వినయ = అడఁకువచేతను, వివేక = తెలివిచేతను, శీలములక్ = సదాచారముచేతను, విశ్రుతుఁడు=ప్రసిద్ధికెక్కిన, అతఁడు=అట్టిసద్గుణములు గలవాఁడు, కీడు పల్కు వే=నీకు చెడుగు కలిగింపు మాటలాడునా?

తా. విదురుఁడు చెప్పుచున్నాఁడు—రాజా! ధర్మరాజు ఇంతకుముందు ఎన్నఁడైనను నీకుఁ గాని నీవారికిఁగాని కీడు కలిగించినాఁడా? నీవు పెద్దతండ్రి వని గౌరవించుచుండె. ప్రియహితవచనములు చెప్పుచుండె. నీవు చెప్పినపని చేయుచుండె శాస్త్రములన్నియుఁ దెలిసికొనినవాఁడై వినయము మొదలగు సద్గుణములు గలిగి లోకమునవారి కందఱికి అనుకూలుఁడై మీ రేమిచేసినను నోర్చియుండువాఁడై తా నన్నమాట తప్పకుండువాఁడు. ఇది నీకును నాకును నే కాదు. లోకమంతయు నెఱుంగు. ఆమహానుభావుండు నీ కిపుడు కీడు తలంచు నని యేల యనుకొంటివి?

౨౫. టీ. నీవుఁ = నీవును, (ధృతరాష్ట్రుండును,) కొడుకుఁ = కుమారుఁడును (దుర్యోధనుఁడును), వారిఁ =వారిని, (పాండవులను) నెఱిలేక = ఒప్పిదములేక, (మంచిచెడ్డ లాలోచింపక) *పఱిచితిరి = బాధపెట్టితిరి. అదియచాలును = అంతే చాలును, (ఇఁకనైనను) ఉచితమైన=వారికి వెళ్లఁదగిన, పాలు= భాగమును, పంచి= పంచిపెట్టి, ఇందు = ఇచ్చివేయుఁడు, పిల్లి † పట్టిన ‡ యీలువుచేసి (ఇచ్చట మాత్ర మావిశేషార్థము

---

*పడుధాతువునకు "బాధపెట్టు" అనునర్థము ఇప్పటి వాడుకకు దూరముగా నున్నది.

†పట్టుధాతువునకు "వ్రతముపట్టు" అనునర్థము ఇప్పటి వాఁడుక యందును గలదు. "ఆయన వ్రతం పట్టెడు" అందురుగదా.

‡ ఇచ్చట 'ఈలువు' అనియే తాటాకు ప్రతులలోనున్నది.

సామాన్యార్థవిషయమున 'మునుల చర్యవంటి వ్రతము' పరము గా వాడఁబడెను. ఆ వ్రతముకూడ వ్యతిరేకలక్షణచే మాయా పరముగఁ బర్యవసించును.) ఉన్నక = పిల్లిపట్టిన వ్రతమును జేసి యున్నంతమాత్రమున, ఏల చెల్లనేర్చును = ఆ దెట్లు చెల్లుఁబడి యగును? ॥

తా. ఓ ధృతరాష్ట్రుఁడా! నీవును నీకొడుకగు దుర్యోధనుఁ డును, మంచిచెడ్డలులేక వారి నింతవఱకుఁ బీడించినదియే చాలు. ఇంకను మాయలు చేసి పీడింపనేల? వారికి వెళ్లఁదగిన భాగమును

కాని యిది యర్థము గాక కాఁబోలు పూర్వముద్రణముల యందంతట 'ఈరువు' అను పాఠమును దెచ్చిపెట్టిరి. ఈరువు = ఎఱచి ('మాంసము') అని శబ్దరత్నాకరములో నున్నది: పిల్లి పొంచికాచియున్నపుడు మాంసము చేసికొన్నయెడల (మాంస ముచేసికొనుట = మాంసమువండుకొనుట) నదియెట్లు సురక్షిత మగును? పొంచియున్న పిల్లి యెట్లయినను నెత్తుకొనిపోవును. అట్లే "ధర్మరాజు పిల్లివలెనే కాచియుండఁగా నీ కెట్లు రాజ్యముదక్కు ను" అని యర్థము చేయవలసియుండును. కాఁబట్టి విదురుఁ డట్లు ధర్మరాజును నీచోపమానమున నిరాదరింపఁడని చెప్పవలసి యున్నది. కావున, ఈలువు, అను పాఠమే యుక్తము. ఈలువు అనుదానికి "పాతివ్రత్యము" అనునర్థమే శబ్దరత్నాకరమునఁ గలదు.

వారి కిచ్చివేయఁడు. క్రిందటికి *రుద్రాక్షలపిల్లి" పట్టిన వ్రత మువంటిమాయ చేయఁబూనిన నెట్లు చెల్లఁబడియగును?

---

* ఒక ముసలిపిల్లి యొకధాన్యపుఁగొట్టులోని యెలుకలనన్నిఁటిని బట్టి తినఁగోరి రుద్రాక్షలు వేసికొని సన్యాసివేషమునుబూని యీక్రింది మాయను బన్నెను. "నేను ఋషిచర్యతోఁ గాలముఁ గడపెదను. ఈపయి నెలుకలను దినను" అని యిట్లు మహాతపశ్శాలివలె నుండఁగా నెలుకలు క్రమక్రమముగా దరికివచ్చుచుఁబోవుచుఁ దుదకుదానినిగాఁఢ నెక్కు గంతులాడుచు దానికి ఫలాదులనుదెచ్చి సపర్యలు చేయుచుండెడివి. అట్లు బాగుగాఁ జనవు కుదురలచ్చి యాపిల్లి యాయెలుకలను జూచి "మిత్రులారా! మీకొక ప్రత్యుపకారముసు జేసెదను. ఒకచోట నెప్పుడును దఱుగని ధాన్యముగల యొక కొట్టుగలదు. దానిలో మిమ్ముల నందఱును బ్రవేశపెట్టెదను. కాని యందఱు నొక్క మాఱు వచ్చినచో గడబిడియగును. కాఁబట్టి యొక్కొక్కరినే తీసికొనిపోయెదను రండు" అని చెప్పి యొక్కొక్కదానినే కొని పోయి యథేష్టముగా భక్షించెను అని యొకకథ గలదు. అద్దానిని మనసులోఁబెట్టుకొని విదురుఁడు పైరీతిగ నుద్ఘటించె నని చెప్పుదురు. ధృతరాష్ట్రుఁ డారుద్రాక్షలపిల్లివలెనె మంచిమాటలాడి పాండవులను 'కల్లుముడిచి' శాంతులను జేసి రమ్మని సంజయుని బంపెను. కాఁబట్టి యట్లుద్ఘాటించుట యుక్తమే. నీవు వారిని మంచిమాటలాడి మోసపుచ్చి వారివంతు ఎగవేయఁ జూచితివి గాని యది జరుగనేరదు అని విదురుఁడు చీవాట్లు పెట్టెను.

౨౮. టీ. మీరు=ధృతరాష్ట్రదుర్యోధనులు, రాజ్యభారంబు= జనులను పాలించుటయందలి ముఖ్యసాహాయ్యము, తుది ముట్టనేరదు = తొలుత మంచిగ నుండినను తుదను వీరి సాహాయ్యము కీడును గలుగఁజేయును.

భా. ధృతరాష్ట్రుఁడా, నీవును, నీకొడుకు దుర్యోధనుఁడును, శకుని కర్ణదుశ్శాసనులు యోగ్యులని సమర్థులని వారివలన మీరాజ్యము చక్కఁబడు నని తలంచుకొనుచున్నారు; గాని తుదకు వారివలన మీకును మీరాజ్యమునకును కీడుమూడు నే కాని మీరు అనుకొనునట్లు మేలుకలుగదు. కావున వారిని నమ్మి పాండవులఁ దిరస్కరించుట తగవు కాదు.

౨౭. టీ. తముఁ బొరెఱుఁగుట = తమబలముల యోగ్యతాయోగ్యతలు తమ మనసులో తాము ఆలోచించి తెలిసికొనుట, పగపడమి=యుక్తాయుక్తములు ఆలోచించి పరులను తిరస్కరింపకుండుట, (తొందరలేమి) తాలిమి = కామక్రోధాదులను మనంబునఁజొరనీకుండుట, విడుపుగలుగుట = మిక్కిలి మూర్ఖపుపట్టు పట్టియుండక దేశకాలాదులను గనిపెట్టి అయుక్తములవిడుచుట.

౨౧. టీ. తగవు = న్యాయము, సైరించి = ఓర్చి.

౨౯. టీ. కార్యంబుచందము = కార్యముయొక్క విధము, ఎల్లి=రేపు, తెఱఁగు=ఉపాయము, హితభాషణములక = హితములయినమాటలచేత, డిందుపఱుపు=పోఁగొట్టుము.

౩౦. టీ. ప్రజాగరము = నిదురపట్టకుండుట, ఉల్లంబునన్ = మనసునందు, వెల్లిగొల్పుచు = నిండునట్లు చేయుచు.

౩౧. టీ. ఒడఁబాటు = ఇష్టము, అలుకక = అసూయపడక, మనుట = జీవించుట.

౩౨. టీ. ఉబ్బు = మదము, ఆపోవక = తృప్తినొందక, ఉనికి = ఉండుట, దురభిమానము = నేను కులశీలవిద్యాధనముల యందు హెచ్చువాఁడ నను తలంపు.

౩౩. టీ. ఏలినవానినిన్ = రక్షించినవానిని, దైవమున్ = దేవతను, ఆలినిన్ = భార్యను, సముచితారాధనసంశీలతన్ = తెస్సగాఁ బూజించుస్వభావముతో, ప్రీతులన్ = సంతోషించిన వారినిఁగా, చేయని పాలసుఁడు = చేయనట్టి నీచుఁడు, ఆఫలములు = అపూజ్యులకు సమర్పింపవలసిన యర్థములను, ఆసపడున్ = అపేక్షించును.

౩౪. టీ. నెమ్మిగలవారిన్ = ప్రీతిగలవారిని, ఒల్లరు = ఇష్టపడరు. ఒల్లనివారిన్ = తమయందు ప్రీతిలేని వారిని. వెనుకఁ దగులుదురు = అనుసరింతురు. అధికత్వమ్మెఱుఁగి యెఱుఁగి = అధికులను భావమునసే కనుఁగొని, తొడగుదురు = ఆశ్రయింతురు. ఇమ్మెఱుఁగని యట్టివారు = ఉపాయ మెఱుఁగని వారు.

తా. నీతిమార్గ మెఱుఁగనివారు లోకములో నెవ్వఁడైనను గొప్పగ నున్నవాఁ డను కారణముచేతనే ఆశ్రయింతురు. కాని అతఁడు తమ కనుకూలుఁడా ప్రతికూలుఁడా యని యోచింపరు.

౩౫. టీ. పొనరించుచు = కలుగఁజేయును.

తా. సజ్జనులకు ధనాదులు వినయాదిగుణములను గలిగించును. దుర్జనులకు మదమును గలిగించును.

౩౬. టీ. ఉజ్జ్వలశరము = మండుచుండు బాణము, నొంచుక్ =నొప్పిగలిగించును. నీతిస్ఫురణము = నీతిప్రకాశము.

తా. సమర్థుఁడయిన విలుకానిబాణము తగిలినను తగులును, లేక తప్పును. సూక్ష్మబుద్ధిలోఁజేసిన యాలోచన, శత్రురాజును అతనిరాజ్యమును తప్పక చెఱచును. కావున యుద్ధముచేత సాధించుటకన్నను, బుద్ధితో సాధించుట మెన్న.

౩౭. టీ. ఒకటిక్ =బుద్ధిని, రెంటిక్ =ధర్మాధర్మములను, మూఁటిక్ = శత్రుమిత్రోదాసీనులను, నాల్గింటక్ = సామదానభేదదండములచేత, ఏనింటిని=పంచేంద్రియములను, ఆఱింటిని= సంధివిగ్రహ యానాసనద్వైధీభావసమాశ్రయంబు లనియెడు షడ్గుణంబులను. (సంధిచేయుట, నిరోధించుట, దండువెడలుట ఉపేక్షించియుండుట, భేదముచేయుట, ముట్టడివేయుట, ఇవి రాజనీతియందు షడ్గుణములు) ఏడు = పైనిచెప్పఁబోవు సప్తవ్యసనములు.

తా. తనబుద్ధితో ధర్మాధర్మములను చక్కఁగా నిశ్చయింపవలయును. అంత తనకు శత్రువులను ఉదాసీనులను సామదాన భేదదండము లనియెడు ఉపాయంబులచే చేసిచేపైనను వశపఱచు కొనవలయును. జితేంద్రియుఁడై యుండవలయును. రాజనీతిషడ్గుణములను ఎఱిఁగి దేశకాలాదులకుఁదగినట్లు ఆగుణ.

ములను ప్రయోగింపవలయును. సప్తవ్యసనములలో దేనియందును ప్రవేశింపరాదు.

౩౮. తా. మధురపదార్థములు ఇతరుల కీయక తాను మాత్రము భుజింపరాదు. ఇతరులు నిద్రపోవునపుడు తాను మేల్కొని కూర్చుండ రాదు. ఒంటరిగాఁ గార్యాలోచనము చేయ రాదు. ఒంటరిగా మార్గము నడువ రాదు.

౩౯. టీ. నడవడి యను మున్నీటికిన్=తననడవడియను సముద్రమును, కడవంబెట్టంగన్ = దాఁటించుటకుఁ దగిన, ఓడ కరణిన్ తగి=ఓడవలె నుండి, సత్యము తాన్ = అసత్యము, ఒడఁగూడును అనినన్=అనుకూలించునని చెప్పఁగా, (దానిని), కడచినన్ = విడిచినయెడల, ఇంకన్, ఒండుగుణము = మఱియొక గుణము, కలదే = కలదా, అరయన్ = విచారింపఁగా.

తా. లోకములో నెవ్వఁడైనను తన జీవితమంతయు ధర్మము దప్పక జరుపుకొనవలయు ననిన సత్యమును మాత్రము కొంచెమైనను తప్పకుండవలయును. అది తప్పెనేని జీవిత మంతయు వ్యర్థమగును.

౪౦. టీ. క్షమియించువారిన్ = ఓర్పుగలవారిని, కని = చూచి, చాలమివెట్టుదురు = అశక్తిని ఆరోపింతురు, అనూన క్షమయ = తక్కువగాని యోర్పే, కడుస్నైఅయ్యుతొడవు = మిక్కిలి ప్రకాశించుభూషణము.

తా. అలంకారములలో నెల్ల యోర్పునకు మించిన యలంకారము మఱియొకటి లేదు. ఉత్తము లగువారు దానిని తప్పక ధరియింతురు.

౪౧. టీ. పరుషములు=కఠినవచనములు, దురితంబులు = పాపములు, విరసోక్తులు=కలిగించుకార్యములు, తొలఁగుట కతనన్ = తప్పుటవలన.

తా. పరుషవచనములు పలుకకుండుటవలనను, పాపకార్యములు చేయకుండుటవలనను, పురుషుఁ డుత్తముఁ డని ఖ్యాతిఁ జెందును.

౪౨. టీ. సైరణ = ఓర్పు, పేదవడియును = దారిద్ర్యము పొందినను, అర్థికిన్ = యాచకునకు.

తా. ఇతరుల యపకారమునకు మాఱుసేఁత చేయఁగలవాఁడైనను ఓర్చి యూరకుండువాఁడును, పేదవాఁడైనను తన శక్తికిఁ దగినట్లు యాచకున కిచ్చువాఁడును బుణ్యపురుషు లనఁబడుదురు.

౪౩. టీ. పాడిదప్పకుండన్ = న్యాయముతప్పక, పడయుసొమ్ములకున్ = సంపాదించినయర్థములకు, అపాత్రములకున్ = తగనివారికి, పెట్టమినిన్ = ఇయ్యకుండుటయు, నెట్టనన్ = తప్పక.

తా. న్యాయమార్గముతో సంపాదించిన ధనమును యోగ్యుల కియ్యకపోయినను, అయోగ్యుల కిచ్చినను రెండువిధముల దోషములు తప్పకవచ్చును.

౪౪. టీ. పొలఁతి = స్త్రీలయందు అత్యాసక్తి, జూదంబు పానంబు = మద్యపానమును వేఁటయు, పలుకు ప్రల్లదంబు = ప్రయోజనములేనిమాట, దండంబు పరుసదనము = తీక్ష్ణముగా దండిం

చుట, సొమ్ము = ధనమును, నివృత్తిప్రయోజనముగ, వమ్ముసేత = చెఱచుట.

౪౫. టీ. పథము=న్యాయమార్గమును.

తా. వానివానికులమునకును, ధనమునకును, అధికారమునకును, దేశకాలములకును తగినట్టివేషమును ధరించుటయు, తన్నుతాను పొగడుకొనకుండుటయు, ఇతరు లెంతనొప్పించినను వారికిఁ గీడుగల్గునట్లు తిట్టకుండుటయు, ఒకరి కిచ్చినదానిని గూర్చి వగవకుండుటయు, తన కెన్నికష్టములు వచ్చినను న్యాయము తప్పకుండుటయు ఇవి నడవడిక కలంకారములు.

౪౬. టీ. చెలిమి = స్నేహము, సంభాషణము = ఒండొరుల సుఖదుఃఖములఁ దెల్పుకొనుట, వివాదంబు = కలహము, త్రోపుఁబాడియుం=పరాభవము, కొఱగాదు=తగదు.

తా. స్నేహాదికార్యములు కులగుణాదులచేత సమానులగువారితోఁ దగుఁగాని, తమకంటె హీనులతోడఁగాని, అధికులతోడఁగాని తగవు.

౪౭. టీ. పంచి = భాగించి, కుడువక = అనుభవింపఁజేయుటకు, పనులయెడక = కార్యములపట్ల.

తా. తనకున్నయర్థమును తనవారితోఁగూడి యనుభవింపవలయును. కార్యము వచ్చినప్పుడు కష్టముల కోర్చి సుఖమల్పమయినను సంతసింపవలయును. తనకుఁగల యర్థమును శత్రువడిగినను ఇయ్యవలయును.

౪౮. టీ. ఉబ్బఁడు = గర్వింపఁడు, ఒకించుకయ్యును = కొంచెమేనియు, తనదెసన్ = తనవలన, తోఁపనీయక = కలుగనీయక, ఉడుపుచున్ = పోఁగొట్టుచు.

తా. సజ్జనుఁ డగువాఁడు తనను జనులు కొనియాడు చుండినను, ఇంకను మంచిగుణములను సంపాదించుచుండును. కోపములు తనయందుఁ గలుగకుండ నివారించుకొనుచుండును.

౪౯. టీ. చందంబులు = నడవడికలు, ప్రసంగంబుగాన్ = ప్రస్తావమును బట్టి, ప్రశంసించి = పొగడి, మానితులఁజేసి = పెద్దవారినిఁగాఁ జేసి, ఉపేక్షించి = వారికష్టములను, తీర్పగలవాఁడైనను, తీర్పకుండి, వెలినుండన్ = రాజ్యము తొలఁగి యుండఁగా, తేఱి చూడరాదు = ఎదిరించి చూడ శక్యము గాదు.

౫౦. టీ. కర్తవ్యము = చేయవలసినపని, విదితంబు = తెలిసినది, చిత్తతాపోపశమము = మనస్సునందలి యారాటమును దీర్చునది.

తా. నీవు యుధిష్ఠిరుని యుద్దేశ్యము తెలియును కదా! నాకును హితమును చెప్పువాఁడవు కదా! నామనస్సు శాంతి నొందునట్లుగాఁ దగినట్టిమాటలను చెప్పుము.

౫౧. టీ. ఇట్లయిన్ = ఈవిధముగా, ఒత్తియడిగినన్ = గట్టిగా నడిగినపుడు, చెప్పంజనున్ = చెప్పవలయును, ఉన్నరూపు = వాస్తవమయినవిధము, చెప్పెదన్, అవధానంబుతోడన్ = ఎచ్చరికతో.

౯౨. టీ. ఎక్కటి=ఒక్కఁడవు, మీను = మత్స్యము, లోలతన్ = ఆశతో, గ్రక్కునన్=శీఘ్రముగా, ఆమిషంబు = మాంసము, ఉక్కివుఁడు=కపటముగలవాఁడు, ఉల్లము=మనస్సు.

తా. రాజ్యము దొరకిన దని తమ్ములభాగ మీయక నీ వొక్కఁడవే యనుభవింపఁ దలఁచుకొంటివి గాని అది నీకు దక్కదు సుమా. చేఁప గాలమున నున్నమాంసమున కాశపడి చచ్చినట్లు నీకొడుకు దుర్యోధనుఁడు పాండవులభాగ మీయఁడేని తుదకు నాశము నొందఁగలవాఁ డగును.

౯౩. టీ. నిరుత్తరుండై=ఉత్తరము చెప్పనివాఁడై, మ్రాన్పడి=వెరపుచేత నిశ్చేష్టుఁడై, తలఁపుల్ = ఆలోచనలు, పెనన్ కొనన్=అతిశయింపఁగా, నిద్రాహానిన్ = నిద్రపట్టకుండుటచేత, తనువు=దేహము, అలయఁగన్ = శ్రమపడఁగా.

౯౪. టీ. నీదుపలుకులన్ = నీమాటలచేత, డెందము తాపంబు = మనస్సునందలి తాపము, కొంత డిందుపడియెన్ = కొంత తగ్గెను. నయానయంబులు=న్యాయాన్యాయములు.

౯౫. టీ. తనియన్=తీరునట్లు, పండకయుండన్ =పండక యుండునప్పుడు, మును=ముందుగా, చవిచేటు = రుచిలేకుండుట, విత్తుచేటు = విత్తనములు చెడుట, పక్వమైనన్=పండినయెడల, ఇంచుచెడదు = కొంచెమైనను రుచి చెడదు, బీజంబు = గింజ.

తా. పండినకాయ కోసిన రుచి లెస్సగ నుండును. గింజ చెడదు. పచ్చికాయఁగోసిన రెండును చెడును.

౪౭. టీ. మాలకరి=పుష్పమాలికలు గట్టువాఁడు, తేఁటి=తుమ్మెద. ఎవరుగందకుండఁగ = ఇతరులు నొవ్వకుండ.

తా. పుష్పములఁగట్టువాఁడు పూలచెట్లను పోషించునట్లు తుమ్మెదలు పువ్వులలోనిమకరందమును గ్రహించునట్లు ఇతరులకు బాధలేకుండఁ జీవించువాఁడు ఉత్తముఁ డగును.

౪౮. టీ. విద్యాసాధనలఁగ = విద్యయందలిసామర్థ్యము నకు, తెవులు = రోగము.

తా. ఇతరులను జూచి వారిధనాదులకు నోర్వఁజాలని వాఁడు వృథాగా దుఃఖము ననుభవించునే కాని యితరులకు హాని లేదు.

౪౯. టీ. ఎవ్వరికిఁ = ఇతరులకు, వెక్కు=అనేకములు. ఊరడపడిన = ఉపకరించుట.

తా. తాను సంతోషముగ నుండవలెనని ఇతరులకు హితము గను ప్రియముగను మాటలాడవలయును. లేదా యనారతుండవల యుండుగాని అనారోగ్యములు కలుగరాదు.

౫౦. టీ. చెలిమి=స్నేహము, పగ=వైరము, కలఁక = మనస్తాపము. పాపగతి = పాపహేతువు, పెంపు = సుఖవృద్ధి, తులువతనము=దుష్టత్వము, సలుపుచుండిన = మాటిమాటికి చేసినచో, పొసఁగదు = తగినట్లు.

తా. మంచికీర్తి వచ్చినను, గౌరవమువచ్చినను, సుఖము వచ్చినను, పుణ్యము వచ్చినను, అపకీర్తి అగౌరవము కష్టము

పాషమం ఏదివచ్చినను మాటలాడుటచేతనే వచ్చుచున్నది. కావున జాగ్రత్తతో తగినట్లు నేర్పుగా మాటలాడవలయును.

౭౧. టీ. వెడిదముగన్ =బలవంతముగ, కత్తిగొడ్డటన్ = తీక్ష్ణమయిన గొడ్డటిచేత, పొడుచున్ = పొడువఁగా, తెగిన మ్రానన్ = విరిగినచెట్టునందు, చిగురు పొడముల్ = చిగురు పుట్టును, పలుకులన్ = మాటలచేత, చెడఁదునిసినకార్యంబు = చెడిపోయినపని, పిదపన్ = తరువాత, ఎట్టున్ = ఏవిధముగ నైనను, నిగుడ నేరదు = చక్కఁబడదు.

తా. తీక్ష్ణమైనగొడ్డట నరికినను చెట్టు చిగురించును. కాని మాటలవిరోధముచేత చెడినకార్యము మఱల చక్కఁబడదు.

౭౨. టీ. తనువునన్ =దేహమునందు,విరిగినయలుగులన్ =గ్రుచ్చుకొని విఱిగిన బాణాగ్రములను, అనువునన్ = ఉపాయముతో, పుచ్చఁగవచ్చున్ = తొలఁగింపవచ్చును, అతినిష్ఠురతన్ = మిక్కిలికఠినముగా, మనమునన్ =మనస్సునందు, నాటిన మాటలు=నాటుకొన్న విరోధవచనములు, వెడలునె=పోవునా?

తా. దేహమునందు గ్రుచ్చుకొనినశల్యములను వెడలించి దుఃఖమును దీర్ప నగుఁగాని విరోధవచనములతో నొచ్చిన మనస్సునకు సుఖము గలిగింప నసాధ్యమగును.

౭౩. టీ. అక్కటా=అయ్యో, ధర్మనందనునియాస్యమునందున్ =ధర్మరాజునోటియందు, ఒకనాఁడు=ఒకదినమునందైనను, కీడుపలుక్కు=కీడునుగొడుమాట, ఒక్కఁడును = ఒక్కటియైనను, నికృష్టవాక్యముల్ =నీచవాక్కులు, ప్రేలుచున్ =పవ

రుచును, వ్రక్కక = అసహ్యపడక, అనుగూపనె = తగునా?

తా. ధర్మరాజు ఎన్నడును మిథ్య భాషించినవాడు కాడు. నీకొడుకులు వారిని నిష్కారణముగ అనేకవిధముల దూషించుచుండినను నీవు వినుచు ఓర్చియుండుట నీకు న్యాయము కాదు."

౭౮. టీ. చేటుకాలమైన = కష్టములను అనుభవింపవలసినకాలము వచ్చినప్పుడు, చెట్టమాటలు = చెడుపల్కులు, నెట్టిగాని తెరువుపట్టుకట్టనులు = న్యాయ్యముగాని మార్గమునకు ద్రోయుకార్యములు, అనీతులు = అన్యాయములు.

తా. కాలము అనుకూలము కాని యప్పుడు ఇతరులు చెప్పునట్టి హితవచనములు మంచివిగా తోచవు. అహితవచనములు, చెడుపనులు మంచివిగా తోచుచుండును.

౭౯. టీ. గర్విష్ఠుడు = మిక్కిలి గొప్పవాడు, వెలిదైన = (సంపదను) పొందనివాడై, నైరణ = ఓర్పు, తని పోవదు = తృప్తి గలుగ లేదు.

౮౦. టీ. సకలపుణ్యాతిశయము = సమస్తమైన పుణ్యములయొక్క సముత్తము, నీతి = న్యాయము, శ్రుతులు = వేదములు, పాడిగాని = న్యాయము తప్పియుండుట, నుతించె = స్తోత్రము చేసెను.

తా. సమస్తపుణ్యకర్మలలో న్యాయము తప్పకుండుట యెక్కువ పుణ్యము అని వేదములందు చెప్పబడియున్నది.

౮౧. టీ. పొగడిక = కీర్తి.

తా. న్యాయము తప్పనివానికి కీర్తిగల్గును. కీర్తియెంత కాలము నిలిచియుండునో అంతవరకు వాఁడు స్వర్గలోకమున నుండఁగల్గును.

౭౮. టీ. నిష్ఠుఁగా నొడ్డి = పందెముగాఁ బెట్టి, పన్నిదంబు నెఱచి = ఇట్లు చేయవలయు నని యేర్పాటు చేసికొని, లాతి = ఇతరుఁడు, తెఱంగు=సంధి.

౭౯. టీ. కర్మములు=చేయఁదగినవి, మప్పునన్ = అభ్యాసముతో, ఇంపు = ఇష్టములు, ధర్మవ్యాపారములు=పుణ్యకార్యములు, పరిణతిన్ = అభ్యాసమును.

తా. పాపములు గాని పుణ్యములు గాని అనవరతము చేయుచుండువాని మనస్సునను అవియే పట్టుపడును. కావున పాపములను విడిచి పుణ్యకార్యములనే అభ్యాసముతో చేయుచుండవలయును.

౮౦. తా. ఆర్యులులేనిది సభ కాదు. ఉత్తమ ధర్మమును బలుకనివారు ఆర్యులు కారు. సత్యములేనిది ధర్మము కాదు. నెపముతోఁగూడినది సత్యము కాదు. కావునఁ గపటములేని సత్యమే సర్వధర్మములలో నుత్తమధర్మము.

౮౧. టీ. నీతిపథంబునన్=నీతిమార్గమందు, శౌర్యసంజాతములు=పరాక్రమముచేత సంపాదింపఁబడునవి, ఆస్ఫీతనములు= నీచములు, కనిష్ఠములు = అధమములు, నీతిబాహ్యులు = నీతిని దప్పినవారు, నీతిమార్గమున జీవించుట యుత్తమము, పరాక్రమము చేత జీవించుట మధ్యమము, సేవచేసిజీవించుట అధమము, కావున నీతిమార్గములు దప్పినయెడ ఉత్తములు నిందింతురు.

౨౨. టీ. కయ్యమునకు = యుద్ధమునకే, కాలుద్రవ్వుదురు = ప్రేరేపింతురు, సూతపుత్రుఁడాదిగాఁగలుగు = కర్ణుఁడు మొదలు అయిన, తగినయమంత్రులు = నీకొడుకులకు ఆలోచన చెప్పెడు వారు, అంతకుమించిన బిరుదులు = నీకొడుకులకన్న ఎక్కువ సాహసమునకు కాలుద్రవ్వుటలో శూరులు, నీతిలేనిత్రోవ = నీతిమార్గమునందు, చేరరు = ప్రవేశింపరు.

౨౩. టీ. విక్రమశీలురు = పరాక్రమమునే ప్రధానముగ నెంచరు. అఖండితసత్ప్రకారకార్యము = తప్పుగాని నీతితోఁ గూడిన కార్యమునే, మెచ్చియుండుదురు = మెచ్చుచుందురు. ఎదురు = శత్రువులు, ఏదినక = మైపైవచ్చినయెడల, కడపట = కడపట, అప్పంగరాదు = వారిని నిలుపుట సాధ్యముకాదు.

తా. పాండవులు పరాక్రమమే ప్రధానముగ నెంచువారు కారు; నీతిమార్గమునఁబోవువారు. ఇతరులు తమపైకివచ్చినప్పుడు విధిలేక పరాక్రమింతురు. అప్పుడు వారిపరాక్రమమునకు ఇతరులు తాళఁజాలరు.

౨౪. టీ. సముచితము = తగినట్టిది, సజ్జనసూనృతమార్గమునకు = మంచివారు మెచ్చునట్టివిధముగా, అమలమతిక = కపటములేని బుద్ధితో.

తా. పాండవులు నిన్ను తమతండ్రినిగా గౌరవించుచుండఁగా నీవు వారిని నీపుత్రులతో సమానముగఁ జూడవలదా?

౨౫. టీ. వారని యెలుకటి = తీరనికష్టమును, ఏడుగడ = రక్షకుఁడు.

తా. పరులకై అనవరతము కష్టమునందుచు నిష్కారణముగ నుపకారము సేయుంమహానీయులే రక్షకులు.

౭౭. టీ. ఒకరునిచేతిప్రోవును=ఇతరునిచేతిరక్షణమును, తదున్నతిప్రాపును = వానియైశ్వర్యముయొక్క ఆశ్రయమును, కాంచి=పొంది, ఎల్లవెంటతుక్ =సకలవస్తువులకు, కొఱంతలేక= తక్కువగాక, అట్టిదాతకుక్ = అట్లురక్షకుండై ఆశ్రయమైన దాతకు, తుదక్ = అంతకుముందు, కీడుచేసినకృతఘ్నునిక్ అప కారముచేసిన(ఉపకారమును తలంపని) పాపుని, కబళింపక్ = తినుటకు, ఒడంబడునె=ఇష్టపడునా?

తా. ఒకరిరక్షణముగోరి వారిచెంతఁ జేరి తగునట్లుసంప దలను పొంది తుదకు అట్టిచ్చువారికి కీడుచేసిన పాపాత్ముఁడు చచ్చినయెడల వాని శరీరమును తినుటకు కుక్కలుసహితము ఇష్ట పడవు.

౭౮. టీ. కృతము= ఉపకారము, తేజోలాభంబులు = పరాక్రమము సంపాదించుటలు.

౭౯. టీ. చేటు=చావు, దూఱొందుట = నిందవడుట, ఈఁగి=ఇచ్చుట, ఎడపడి=క్రమముగా,

తా. లోకములో నెల్లవారికిని; బ్రతుకుటయు,చచ్చుటయు, స్తుతింపఁబడుటయు, నిందింపఁబడుటయు, మొదలగునవి యెడపడి వచ్చుచుండును. వానికై చింతిపఁ బనిలేదు.

౮౦. టీ. వగపక్ = చింతించినయెడ, తరుగుక్ = తగ్గును, రూపఱుక్ = రూపముపోవును, తెగుట = రోగము,

తూలక = మిక్కిలి, నలంగినక = కృశించినయెడ, పగతుర
నక = శత్రువులను.

తా. మిగుల చింతించుచున్నయెడల బలము తగ్గును. రూపము పోవును. బుద్ధి తప్పును. రోగము వచ్చును. దేహము కృశించును. శత్రువులు చూచి సంతోషింతురు.

గా. ౨. టీ. రిత్తయగు ఉపచారములక = వ్యర్థమైన ప్రియపు మాటలచేత, ఊడిగించితిక = మనోవ్యథ కలిగించితిని, మృత్తి = మృత్యువు, పోరక = యుద్ధమందు, వగలు = చింతించుటలు, మిగులకయును నే = తప్పిపోవునా?

తా. నేను సత్యవంతుడైన ధర్మరాజునకు కష్టము కలిగించితిని. దురాత్ములైన నాపుత్రులకు యుద్ధమున మృత్యువు తప్పక కలుగును. నాకు దుఃఖమొకటేగదా మిగులునది.

గా 3. టీ. నెవ్వగలు=మనోవ్యథ.

గా ౪. టీ నియమతపమును = తప్పక చేయు తపస్సును, ఇంద్రియనిగ్రహంబు = ఇంద్రియములను జయించుటయు, భూరివిద్యయుక=అధికమైన విద్యయు, శాంతిక=మనోవేదన లేకుండుటను.

తా. నియమముగల తపస్సు, ఇంద్రియజయము, అధిక విద్య ఇవి మనోవేదన లేకుండుటకు కారణములే కాని, వీని కన్నిటికంటె ఎక్కుడైన లాభము లోభము లేకుండుట.

గా ౫. టీ. పోగితము=కలహము, గోవ్రాతము నాక్రమము = గోసమూహముయొక్క సంచారము, విప్రవర్గము = బ్రాహ్మణసమూహము, కాంచుట=కష్టపెట్టుట.

తా. బంధువులతో విరోధము సేయరాదు. గోవులను బాధింపరాదు. బ్రాహ్మణులను మించరాదు. స్త్రీలను కష్టపెట్టరాదు. ఇట్లు చేయకుండుట శ్రేయస్కరము.

౪౭. టీ. అలమికొని=కలిసికొని, ప్రాపులు=రక్షణములు, ప్రాపులు = చేరికలు, ఎలమికలిమి = స్నేహము.

తా. బంధువులు ఒకరితో నొకరు కలసి మెలసి, ఒండొరులకు సహాయపడుచు నుండినయెడల, వారివంశము తామరకొలని వలెమి గుల వృద్ధి పొందుచుండును.

౪౮. టీ. కరి = ఏనుగులు, తురగగుర్రములు, ఆది = మొదలగువానియొక్క, ఘట్టనయుక్=ఒరిపిడియు, భూరుహావితానము = చెట్లమొత్తము, ఎల్లిదము = లకువైనది.

తా. చెట్లమొత్తము ఒక్కటే గుంపుగాఁ జేరియుండినయెడ, వానిని, ఏనుఁగు మొదలగునవిగాని, వాయువుగాని కదపఁ ద్రోయఁ జాలవు. అట్లే బంధువులు ఐకమత్యము గలిగియున్న యెడ నితరుల కసాధ్యు లగుదురు.

౪౯ టీ. ప్రాపు=రక్షకము, అజయ్యులు=జయింపరానివారు, ప్రియవాదులు=ఇచ్చకము లాడువారు, అప్రియంబు = ఇష్టము గానిది, తథ్యంబు=సత్యంబు, కంటగించునట్లు =నొచ్చునట్లు, తొలంగుట=విడుచుట, లావు=బలము, వెలిసేయుట = పోఁగొట్టుట, నిస్తారకులు = ఉద్ధరించువారు, అప్రతిహతంబులు= అడ్డులేనివి.

౫౦, టీ. ధర్మోజయతి యని=ధర్మమే జయించును అని.

౫౧. టీ. భవత్ప్రసాదంబు=నీయనుగ్రహముచే, అల్పలిప్సలు = చిన్నయాశలు, ఈపనకుపన్ = ఈశలవానివలన, పశ్చాత్తాపము = వెనుకటి దుఃఖము, ప్రతీకారము = మారుసేత, ఈయకొని = ఒప్పుకొని.

౫౨. టీ. సమరము=యుద్ధము, చాఁజనదే=చావనుండెదవు, ఆధి=మనోవ్యథ, జరా=ముసలితనము, సమన్వితములు = కూడినవి, చేటు=చావు.

౫౩. టీ. గజతురగాదిసంపదలు = ఏనుఁగులు, గుఱ్ఱములు మొదలగుసంపదలు, కాంతలతో విహారలీలలు = స్త్రీలతో వేడుకగా విహరించుటలు, ప్రజలకు=జనములకు, అనురాగము= ప్రీతి, పోరులకు=యుద్ధములందు, మిక్కుటముగు=అతిశయించియుండుటయును, విస్ఫురితము = ప్రకాశించుచున్న, అనులేపము=గంధము.

తా. లోకములో గణ్యతమైన ఐశ్వర్యమును పొందియును లోకరంజకముగ రాజ్యముచేసియును, వస్త్రాభరణాది వైభవంబులు గలిగియును, సమస్తసుఖంబులు పొందియును, కాలమువచ్చినప్పుడు పోయినవారే కాని నిల్చినవారు లేరు.

౫౪. టీ. తావలము = ఉనికిపట్టు, తథ్యము = నిజము.

తా. నేఁజెప్పినమాటలు నీ చెవికి చేదగును గాని, వినఁజాలి లేని వినుము. లేదా విడుము. నామాట సత్యము. ఇదియే ఇహపరములకు మంచిది.

౯౭. టీ. తగన్ = ఒప్పునట్లు, నీలోన్ = మనస్సులోనే, పొందు = స్నేహము, ప్రెగ్గడలకున్ = విద్వాంసులకు, పెంపేర్పడఁగన్ = వృద్ధిగలుగునట్లు.

తా. నేఁ జెప్పినమాటలు బాగుగా ఆలోచింపుము. ధర్మరాజును విడువవద్దు. నీకొడుకులకును మఱియు పెద్దవారికినిఁ జెప్పి యీకార్యము చక్కఁజేయుము.

౯౮. టీ. ముదంబు = సంతోషము, నమ్మమి = నమ్మకుండుట. ఆత్మన్ = మనస్సులో, పెనంగొనన్ = కూడుకొనఁగా, పెద్దపడికిన్ = చాలసేపటికి, కార్యవృత్తి = కార్యముచేయవలసిన విధము, నూల్కొనియెన్ = పట్టువడెను. అకుంఠితనిశ్చయుఁడవై = చెడని నిశ్చయముగలవాడవై, వ్రాలిన దెసన్ = ఇష్టపడినయట్లు వ్రాలకుండినన్ = ఒప్పుకొనకుండినయెడ.

తా. అందుకు విదురుఁడు మనస్సున సంతోషించియు అతనిమాటయందు నమ్మకముచాలక యిట్లనియె. ఓరాజా! యింతసేపటికి నీమనస్సు తగినట్టికార్యమును కనుఁగొనినది. ఈనిశ్చయము, దుర్యోధనుని మాటలచేత తప్పకుండ, నెఱవేర్చుట మాకు మిక్కిలి ప్రియమైనది.

౯౯. దైవంబ = దైవమే, నేర్పుఁగాక = సామర్థ్యము గలదిగాని, ఇటువోవఁగన్ = ఇట్లుచేయుటకుండదు. నేరన్ = తెలియకుంటకు, నేనేర్తున్ = నేనెఱుఁగుదును, ఎక్కుడు = అధికమైనది, పౌరుషము = పురుషప్రయత్నము.

తా. పురుషప్రయత్నమువలననే కార్యమగు నని తలంప

రాదు. దానికన్న మించినది ధైర్యము, ప్రయత్నము కావలెను తోడ పౌరుషము పనికిరాదు.

౧౦౧. టీ. ధర్మపథము = ధర్మమార్గము, నీతిశాస్త్రము = నీతియందలి వాస్తవము, పరమార్థదృష్టి = పరమార్థమునందలి ఆలోచన.

తా. విదురుండా! నీవు ధర్మమును, నీతిని చక్కగా దెలిపితివి. పరమార్థజ్ఞానము గలుగఁజేయునట్టి వాక్యములను నాకు దెల్పుము.

విదురనీతి టిప్పణము

సమాప్తము.



చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1948.

పద్యకావ్యములు

		ప్రతి 1-కి రూ.	అ.
అడవిమల్లెలు	...	0	8
అధ్యాత్మరామాయణము	...	2	0
అనంతునిఛందము, (ఛందోదర్పణము)	...	2	0
అనిరుద్ధచరిత్రము	...	0	10
కవిత్వతత్త్వవిచారవిమర్శనము	...	1	8
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	6
ఆముక్తమాల్యద, (విష్ణుచిత్తీయము)	...	6	0
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	2
ఆంధ్రభాగవతము, పద్యకావ్యము	...	15	0
ఆదిపర్వము, పద్యకావ్యము, పెద్దచ్చు	...	1	8
,, టీక	...	4	0
ఆంధ్రభారతము, పద్యకావ్యము:—			
ఆది సభాపర్వములు గలసంపుటము	...	4	0
ఆరణ్యపర్వము	...	4	0
విరాటోద్యోగపర్వములు	...	4	0
భీష్మద్రోణపర్వములు	...	4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	4	0
శాంతిపర్వము	...	4	0
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	4	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	11	4
యుద్ధపంచకము, స్త్రీపర్వము	...	7	8
శాంతి సప్తకము	...	7	8
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారిది	...	0	12

		ప్రతి 1-కి రూ.	అ.
ఆనందరంగరాట్ఛందము	...	1	8
ఆంధ్రనామసంగ్రహము, పద్యరూపము	...	0	4
,, టీకతో బ్రౌను పేపరు	...	0	8
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబ నిఘంటువు కాలికో	...	2	0
ఆంధ్రభాషాభూషణము, విసర్గతో	...	0	6
ఆంధ్ర శ్రీమద్రామాయణము—జనమంచి శేషాద్రిశర్మ గారిది, 3 సంపుటములు	...	15	0
డిటో 7 సంపుటములు	...	18	0
ఆంధ్రభాషార్ణవము	...	1	0
ఉత్తరరామాయణము, చక్కనిగూర్పు	...	6	0
ఉత్తరహరివంశము	...	3	0
కవిరాజమనోరంజనము	...	1	4
కృష్ణదండకము	...	0	2
కృష్ణరాయవిజయము	...	0	3
కాశీఖండము	...	3	8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతం)	...	0	6
డిటో గట్టుప్రభువుకృతము	...	0	3
గజేంద్రమోక్షము, సటీక	...	0	10
గయోపాఖ్యానము, రామనామాన్వితిని	...	0	12
గద్యపద్యసంగ్రహము, విద్వాన్ జి. వే. సుబ్రహ్మణ్య శర్మ గారిది	...	0	8
,, గొత్తి సూర్యనారాయణశాస్త్రిగారిది	...	0	12
గరుడాచలము—యక్షగానము, పెద్దమ్మ	...	0	3
గీతమంజరి, చిలకమర్తి లక్ష్మీనరసింహము	...	0	4
చిత్రభారతము, [illegible]		1	8

		ప్రతి 1-కి రూ.	అ.
చెన్నపురీవిలాసము	...	0	8
చెన్నబసవపురాణము	...	1	4
ఛందోదర్పణము (అనంతునిఛందము)	...	2	0
తెనుఁగుసమస్యలు	...	0	3
దశావతారచరిత్ర	...	3	0
దసరాపద్యములు	...	0	2
దేశింగురాజుకథ (జంగంకథ)	...	0	8
ధ్రువోపాఖ్యానము, సటీక	...	0	10
నలోపాఖ్యానము, సటీక	...	0	8
నలచరిత్ర, ద్విపద, క్యాలికోబైండు	...	2	4
నిర్వచనోత్తరరామాయణము	...	1	8
నిరంకుశోపాఖ్యానము	...	0	8
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	...	0	6
నీలాసుందరీపరిణయము	...	0	8
పంచతంత్రము, నారాయణకవిది	...	1	8
డిటో వేంకటనాథరాజకవికృతము	...	1	4
డిటో కాలికోబైండు	...	2	0
పల్నాటివీరచరిత్రము	...	3	0
ప్రభావతీప్రద్యుమ్నము	...	1	12
పారిజాతాపహరణము, చిన్నసైజు	...	1	0
,, సాంధ్రటీకాతాత్పర్యము	...	3	0
బ్రహ్మోత్తరఖండము, క్రౌన్‌ఫారం	...	1	8
బిల్హణీయము	...	1	0
భోగినీదండకము	...	0	2

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, మదరాసు.

		[illegible]	[illegible]
వివేకసింధు, కొండనార్య ప్రణీతము	...	1	0
వేంకటాచలమాహాత్మ్యము	...	[illegible]	0
వేమనపద్యములు	...	0	[illegible]
,, బ్రౌనుదొరగారి ఇంగ్లీషు [illegible]	...	1	[illegible]
,, (2728) చిన్నసైజు	...	[illegible]	[illegible]
,, (2728) ఆంధ్ర [illegible]	...	[illegible]	[illegible]
వేమనశతకము	...	0	[illegible]
విజయవిలాసము	...	[illegible]	[illegible]
విదురనీతి, సటీక, ఆంధ్ర [illegible]	...	0	[illegible]
వైశ్యపురాణము	...	1	[illegible]
వైజయంతీవిలాసము	...	1	0
శతకంఠరామాయణము	...	1	0
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	...	1	0
శశాంకవిజయము	...	1	[illegible]
శశిరేఖాపరిణయము, అప్పకవికృతము	...	1	0
శివలీలావిలాసము	...	0	[illegible]
శేషధర్మము, తామరపల్లి [illegible]	...	1	0
శుకసప్తతి, కదిరీపతికృతము	...	1	[illegible]
సమీరకుమారవిజయము	...	1	[illegible]
సప్తమస్కంధము, [illegible]	...	0	[illegible]
,, సటీక, చిన్నసైజు	...	[illegible]	[illegible]
సంజయరాయబారము, సటీక	...	0	[illegible]
సారంగధరచరిత్ర	...	[illegible]	0
,, టీక దీపాల [illegible]		[illegible]	[illegible]
సీతారామరామాయణము	...	1	0
సుదక్షిణాపరిణయము, [illegible]	...	[illegible]	[illegible]

	ప్రతి 1-కి రూ.	అ.
హంసవింశతి ...	1	8
హరవిలాసము, శ్రీనాథకవి ...	1	8
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక ...	5	0
మానసబోధశతకము ...	0	3
ఆంధ్రనాయకశతకము ...	0	6
మాతృశతకము ...	0	2
రామతారకశతకము ...	0	4
రామప్రభుశతకము ...	0	2
దేవకీనందనశతకము ...	0	2
ప్రసన్నరాఘవశతకము ...	0	3
చంద్రశేఖరశతకము ...	0	2
సర్వేశ్వరశతకము ...	0	2
సంపగిమన్నశతకములు ...	0	2
రుక్మిణీపతిశతకము ...	0	2
ముకుందశతకము ...	0	2
శివశతకము ...	0	2
నారాయణశతకము ...	0	2
ఉన్నవరాజగోపాలశతకము ...	0	4
భక్తచింతామణిశతకము ...	0	2
సీతాపతిశతకము ...	0	2
రాజశేఖరశతకము ...	0	2
రంగేశ శతకము ...	0	2
రంగశాయిశతకము ...	0	4

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.